# తానా పత్రిక

## Telugu Association of North America

❖ Volume - 30 ❖ Issue - 9 ❖ October 2023



**We congratulate**

# TANA

**on it's**

**Successful completion of**

## 23rd National Conference

A real estate investment firm that prides itself on expanding your investment portfolio while standing firm on our commitment to grow with you.



**ilan**™

*Chowdary 'Charlie' Yalamanchili, President*

www.ilaninvestments.com • charlie.yalamanchili@ilaninvestments.com

(281) 444-1585 Phone • (832) 415-0333 Fax

4420 Cypress Creek Parkway • Houston, TX 77068

EQUAL HOUSING OPPORTUNITY

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732
26233 Taft RD, Novi, MI 48374

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

Volume-30 Issue-10
October 2023

***Our Mission***

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**

*Editor*
**Sai Brahmanandam Gorti**
gorthib@gmail.com

*Associate Editor*
**Naveen Vasireddy** (India)
kathanaveen@gmail.com

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.

*President*
**Niranjan Srungavarapu**
(248) 342-6872
president@tana.org

*Secretary*
**Sateesh Kumar Vemuri**
(925) 989-4536
secretary@tana.org

*Treasurer*
**Ashok Babu Kolla**
(270) 293-0003
secretary@tana.org

*Joint Secretary*
**Murali Talluri**
2162693227
jointsecretary@tana.org

*Joint Treasurer*
**Bharath Maddineni**
(678) 772-1681
jointtreasurer@tana.org

*Chairman, Board of Directors*
**Dr. Hanumaiah Bandla**
(248) 788-9522
bodchairman@tana.org




కవర్ ఫోటో
రామకృష్ణ, హోస్‌పేట




పేద విద్యార్థులకు సైకిళ్ల వితరణ
16

Dr. Navaneeta Krishna Backpack Program
18





విజయవంతంగా తానా కళాశాల పరీక్షలు
21

కొలంబస్‌లో తానా క్రికెట్ టోర్నమెంట్
24





2023లో అతిపెద్ద తానా క్రీడా మహోత్సవం
26

వంశీ ఏవో కొన్ని గుర్తుకొస్తున్నాయి లేడీస్ టైలర్-4
30




# ఇంకా...


Editorial ... 05
TANA President's Message ... 06
TANA Executive Committee ... 08
TAANNAA Board of Directors ... 09
TAANA Foundation ... 10
TANA Foundation Donation Form ... 14
తానా బ్యాక్‌ప్యాక్ ప్రోగ్రామ్ ... 17
న్యూజెర్సీలో గీతాగాన ప్రవచనం ... 17
Kalasala Exams in Michigan & Canada ... 20
పాఠశాల చిన్నారులకు ఉత్తీర్ణతా పత్రాలు ... 22
డిటిఎల్‌సి పాతికేళ్ల పండుగ ... 41
డిజిటల్ యుగంలో తెలుగు
- రామారావు కన్నెగంటి ... 42
ప్రవాసంలో తెలుగు సాహిత్యంతో నా అనుభవాలు
- పద్మవల్లి ... 49
కథ - హద్దులు
- కొట్టం రామకృష్ణారెడ్డి ... 52
గ్రంథ పరిచయం - తెలుగుదారి ... 59
'తాత'లకు భారీ విజయాలు
- జలపతి & శ్రీ అట్లూరి ... 63



# సంపాదకీయం

తానాపత్రిక పాఠకులకి దసరా శుభాకాంక్షలు!

ఈ శరన్నవరాత్రులలో వచ్చే బతుకమ్మ పండగ శుభాకాంక్షలు!!

కొద్ది వారాల క్రితం మిడిల్ ఈస్ట్‌లో యుద్ధ వాతావరణం నెలకొంది. కారణాలు ఏమైనా అమాయక ప్రజలు బలైపోతున్నారు.

*An hour to suffer, a lifetime to live* - ఈ మాటలు లియో టాల్‌స్టాయ్ రాసిన *How Much Land Does a Man Need?* పుస్తకంలోవి.

ఆ వాక్యం అర్థం మారి- *An hour to live, a lifetime to suffer*- అన్నట్లుగా వాతావరణం ఉంది. త్వరలోనే శాంతి చేకూరి మామూలు పరిస్థితి వస్తుందని ఆశిద్దాం.

చాలామంది దృష్టిలో సాహిత్యం ఒక కాలక్షేప వ్యాపకం.

పైన టాల్‌స్టాయి చెప్పిన మాటలు రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో చెప్పినవి. ఈ యుద్ధం సమసిపోయాక అనేకమంది తమ బాధలూ-భయాలూ, కష్టాలూ, సమస్యలూ ఇవన్నీ రాస్తారు. అటువంటివి చదివినపుడు, మనుషులు క్షణాల్లో మారిపోరు కానీ, కనీసం దృక్పథాలైనా మారే అవకాశం వుంది.

సాంకేతిక ప్రగతి పెరిగింది కనుక అనేక సంఘటనలు నిక్షిప్తం చేయబడతాయి.

ప్రస్తుత వాతావరణంలో గాంధీ వంటి వ్యక్తి ఒకరు కాదు; వందమంది కావాలి, మారణ హోమాలు చల్లారడానికి.

ఎప్పటిలాగే, ఈ సంచికలో కథలూ, వ్యాసాలూ, సినిమా కబుర్లతో ఈ తానాపత్రిక మీ ముందుకొచ్చింది.

అభినందనలతో...

సాయి బ్రహ్మానందం

# President's Message



**NIRANJAN SRUNGAVARAPU**
*President*

తానాపత్రిక పాఠకులకీ, కార్యవర్గానికీ, సభ్యులకీ అందరికీ బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు!

ముందుగా తానా సభ్యులకి ఒక సూచన:

గత నెల సెప్టెంబర్ 29న మేరీలాండ్ కోర్టు వారు తానా సభ్యులందరికీ TRO ఒకటి ఇష్యూ చేసారు. అక్టోబర్ 13న Final Injection Order వచ్చింది.

తాన బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ జూలై 10న నిర్ణయించిన సెలక్షన్ ప్రాసెస్ చెల్లదనీ, తానా Bylaws ప్రకారం ఓటింగ్ ఎలక్షన్‌కి వెళ్లాలని నిర్దేశించారు.

అతి త్వరలోనే తానా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌తో చర్చించి కొత్త ఎలక్షన్ షెడ్యూలు ప్రకటిస్తాము.

తానా ఫౌండేషన్ ద్వారా జరుగుతున్న కమ్యూనిటీ కార్యక్రమాలు- బ్యాక్ ప్యాక్ ప్రోగ్రామ్, టీమ్ స్క్వేర్ కార్యక్రమాలు, తెలుగువారి ఇమ్మిగ్రేషన్ సమస్యలు- -సంప్రదించడానికి 1-800-OUR-TANA నంబరుకి కాల్ చేసి వివరాలు పొందగలరు.

ఇవికాకుండా తానా ఫౌండేషన్ ద్వారా జరుపుతున్న చేయూత, ఆదరణ, హెల్త్ క్యాంప్స్ కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి.

తెలుగుభాష కోసం చేపట్టనున్న ఒక ప్రత్యేక కార్యక్రమ వివరాలు త్వరలోనే తెలియజేస్తాము.

అలాగే వందే విశ్వమాతరం, అమ్మా-నాన్నా-గురువు కార్యక్రమాలు వచ్చే నవంబరు నుండి ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు సంఘాలతో కలిసి మొదలుపెట్టాలని ప్రణాళిక చేస్తున్నాము.

తానా విడివిడిగా చేసే చాలా కార్యక్రామాలని నిర్దిష్టమైన పథకంలా ఒక పద్ధతిలో ఆర్గనైజెడ్‌గా నిర్వహించాలని తానా కార్యవర్గం అభిలషిస్తోంది.

తానా నిర్వహించే సేవా కార్యక్రమాలపై మీ సలహాలు, సూచనలు ఉంటే మా కార్యవర్గాన్ని సంప్రదించండి. మనమందరం కలిసి ఒక కుటుంబంలా పనిచేస్తేనే విజయం సాధించగలమని నా నమ్మకం.

మీ

నిరంజన్ శృంగవరపు

# TANA EXECUTIVE COMMITTEE - 2023-2025



**Niranjan Srungavarapu**
*President*



**Sateesh Kumar Vemuri**
*Secretary*



**Ashok Babu Kolla**
*Treasurer*



**Murali Talluri**
*Joint Secretary*



**Bharath Maddineni**
*Joint Trerasurer*

# TANA BOARD OF DIRECTORS - 2023-2025



**Dr. Hanumaiah Bandla**
*Chairman*



**Murali Vennam**
*Secretary*



**Lakshmi Devineni**
*Treasurer*



**Janardhan Nimmalapudi**
*Director (Non-Donor)*



**Srinivas Lavu**
*Director*



**Dr. Chowdary Jampala**
*Director*



**Dr. Nagendra Srinivas Kodali**
*Director*



**Niranjan Srungavarapu**
*Ex Officio Member*
*President, EC*



**Anjaiah Chowdary Lavu**
*Ex Officio Member*
*Past President, EC*



**Jayasekhar Talluri**
*Ex Officio Member*



**Sateesh Kumar Vemuri**
*Ex-Officio Member*
*Secretary, EC*



**Ashok Babu Kolla**
*Ex-Officio Member*
*Treasurer, EC*



**Venkataramana Yarlagadda**
*Ex Officio Member*



**Sasikanth Vallepalli**
*Ex Officio Member*
*Chairman, TANA Foundation*



**Srikanth Polavarapu**
*Ex-Officio Member*
*Treasurer, TANA Foundation*

# TANA FOUNDATION - 2023-2025



**Niranjan Srungavarapu**
*President*



**Sasikanth Vallepalli**
*Secretary*



**Srikanth Polavarapu**
*Treasurer*



**Vinaykumar Maddineni**
*Trustee (Non Donor)*



**Vidyadhar Garapati**
*Trustee*



**Kiran Gogineni**
*Trustee (Non Donor)*



**Purushotham Chowdary Gude**
*Trustee (Non Donor)*



**Srinivas Oruganti**
*Trustee (Non Donor)*

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

# Telugu Association of North America

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID: 36-3060732

# TANA Member Benefits








## Car Rentals

**Enterprise and National Car Rental**
Account # OSMBAQT| Discount upto 10% |Prioirty car rental

**Budget Car Rental:** CDP# V124932 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Avis Car Rental:** CDP# T326011 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Dollar Car Rental:** CDP# 3075644 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

**Thrifty Car Rental:** CDP# 3075647 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

## Hotel and Hospitality

**Hyatt Group:** Corporate Code 225686 | 15% Discount on all participating Hyatt Group Hotels
Enter you're the corporate code under Special Rates- Corporate or Group code.

**IHG Group:** Corporate Code 787101128 | 7% Discount on all participating IHG Hotels

**Choice Group:** Corporate Code 00746710 5% Discount on all participating Choice Hotels Group

## Residential Services

**Sherwin Williams:** Corporate Account# 7901-4243-4 Upto 60% off

**Mattress Firm:** Corporate Account#13081634 Upto 65% off
Please reach out to Ashok Kolla to place order

## Automobile

**Discount Tires:** Corporate Account 63928 10% Discount on All tires Price match guaranteed.

**Mavis Tires:** Corporate Account 12956 15% Discount on Tires, Brakes & Other Services | Price match guaranteed.

**Jiffy Lube:** Corporate Account 13081634 15% off oil changes

**Valvoline:** Corporate Account P4083246 15% off oil changes, and car services | Tax Exempt

**Take 5:** Corporate Account 172285 25% off on all services | Extra 5% off before 9 AM and afer 5PM Additional 5% off Ancillary items

**NAPA Autoparts:** Corporate Account 18776 Upto 30% off car parts and accessories Tax Exempt



**Niranjan Srungavarapu**
TANA, President



**Ashok Babu Kolla**
TANA, Secretary

We believe members are heart for our organization and we will continuously strive to provide more benefits for our members. Should you have any questions regarding this benefits,
**Please feel free to call Ashok Kolla @ 1-270-293-0003**

# TANA ELECTIONS 2023

***"To identify and address social, cultural and educational NEEDS of North America Telugu Community in particular and Telugu people in general"***

**A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732**

**26233 Taft RD, Novi, MI 48374 info@tana.org**

## ANNOUNCEMENT & SCHEDULE OF ELECTIONS

*Dear Members:*

*By authorization of the Board of Directors of the Telugu Association of North America (TANA), the Nominations and Elections (N/E) Committee will be conducting the organizational elections for the 2023-2025 term for the Executive Committee and 2023-2027 term for the Board of Directors and the TANA Foundation. On 11th Oct 2023, Maryland Montgomery County Circuit Court ordered the elections to be completed by Jan 25, 2024. The N/E Committee requests all members to cooperate in this effort and choose the future office bearers of TANA. Those who are interested to contest may send their applications by following guidelines properly. Application form and procedures enclosed.*

***Chairman***

**Kanakam Babu Inampudi**

***Members***

**Anjaneyulu Koneru, Raja Mutyala**
**Venkateswara Rao Kata, Raghavendra Choudary Vemulapalli**

***Conducted By***

**TANA Nominations/ Elections Committee**
**(Email: elections@tana.org)**

## NOMINATIONS/ ELECTIONS SCHEDULE

| | |
|---|---|
| Publication of Election Schedule | Tuesday October 31, 2023 |
| Last date for receipt of nominations | Thursday, November 16, 2023 |
| Approval of nominations/notification to candidates | Wednesday, November 22, 2023 |
| Last date for withdrawal of nominations | Thursday, November 30, 2023 |
| Publication/notification of final list of Nominations | Sunday, December 3, 2023 |
| Final day to submit Election Flyers | Wednesday, December 6, 2023 |
| Ballot mailing by USPS 1st class | Friday, December 15, 2023 |
| Last date by which ballots must be received | Wednesday January 10, 2024 |
| Ballot Counting | Saturday, January 13, 2024 |
| Certification/ Publication of election results | Sunday January 14, 2024 |

# OPEN POSITIONS FOR THE 2023-2025/27 ELECTION CYCLE

## *Board of Directors*

Three (3) Open Positions as follows - Four Year Term - 2023-2027
Non-Donor Director: Three (3) Positions
Donor Director: One (1) Position

## *Executive Committee*

Twenty Nine (29) positions as follows; two year term (2023-2025)

- Executive Vice President
- Secretary
- Treasurer
- Joint Secretary
- Joint Treasurer
- Community Service Coordinator
- Cultural Service Coordinator
- Women Services Coordinator
- Councilor - At large
- International Coordinator
- Sports Coordinator
- Regional Representative - New England
- Regional Representative - New York
- Regional Representative - New Jersey
- Regional Representative - Mid Atlantic
- Regional Representative - Capital
- Regional Representative - Appalachian
- Regional Representative - Southeast
- Regional Representative - North
- Regional Representative - Ohio Valley
- Regional Representative - Midwest
- Regional Representative - South Central
- Regional Representative - DFW
- Regional Representative - Southwest
- Regional Representative - North Central
- Regional Representative - Southern California
- Regional Representative - Northern California
- Regional Representative - North West
- Regional Representative - Rocky Mountains

*(Please refer Bylaws for geographical area associated with each Region)*

## *Foundation*

Seven (7) open positions as follows - Four (4) year term (2023-2027)
***Foundation Trustee:*** 4 Years term (Five positions)
***Foundation Donor Trustee:*** 4 Years Term (Two positions)

**Dr. Hanumaiah Bandla**
Chairman
Board of Directors - TANA

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ____________________________________________

Address: ____________________________________________

Email Address:________________________ Phone:________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600) (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ______________ (Payable to TANA Foundation)

Credit Card Number: ____________________________________________

Billing Address: ____________________________________________

CV Code: ____________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***

WWW.TECHINSURANCEINC.COM

# YOUR EMPLOYEES HEALTH OUR PROMISE



**HEALTH INSURANCE FOR IT COMPANIES**

**BUSINESS INSURANCE**

**VISITORS INSURANCE**



**MURALI TALLURI**
FOUNDER
+1 (512) 917 - 8686
murali@techinsuranceinc.com

TECH INSURANCE AGENCY
EMPLOYEE BENEFITS & BUSINESS INSURANCE

(512) 917-8686
Fax:1-512-829-3488

Contact us:3000 Polar Ln, Unit#802
Cedar Park ,TX,78613

# తానా ఫౌండేషన్ ఆదరణ

## పేద విద్యార్థులకు సైకిళ్ల వితరణ




తానా ఫౌండేషన్ మరియు దాత విడదల నిహారికా ఫౌండేషన్ ద్వార 112 చిలకలూరిపేట నియోజకవర్గం పేద విద్యార్థులకు ఉచితంగా నిహారికా ఫౌండేషన్ వ్యవస్థాపకులు విడదల సాంబ శివరావుగారు, దాత విడదల షిఖేంద్రనాధ్ ఆద్వర్యంలో పంపిణీ చేసారు. తానా ప్రెసిడెంట్ నిరంజన్ శ్రీంగవరపు, తానా ఫౌండేషన్ ఆదరణ కోఆర్డినేటర్ రవి సామినేని దాతలకు కృతజ్ఞతలు తెలియచేసారు.






# తానా బాక్‌ప్యాక్ డ్రైవ్






తానా డిఎఫ్‌డబ్ల్యు బృందం సెప్టెంబర్ 8, 2023న TED POLK MIDDLE SCHOOL, Carrolltonకు ప్రయోజనం చేకూర్చే బ్యాక్‌ప్యాక్ డొనేషన్ డ్రైవ్‌ను విజయవంతంగా నిర్వహించింది. మొత్తం 2850 డాలర్లు సేకరించి చెక్కును పాఠశాల ప్రిన్సిపాల్ క్యారీ మిల్లర్‌కు అందజేశారు. తానా చేసిన ఈ ఉదార చర్యను పాఠశాల సిబ్బంది స్వాగతించారు. ఈ డ్రైవ్‌కు సహకరించిన తానా అధ్యక్షుడు నిరంజన్ శృంగవరపు, దాతలు మరియు వాలంటీర్ల మద్దతుకు తానా డిఎఫ్‌డబ్ల్యు బృందం కృతజ్ఞతలు తెలుపుతోంది. అశోక్ కొల్లా, పరమేష్ దేవినేని, శ్రీకాంత్ పోలవరపు, లోకేష్ నాయుడు, ప్రవీణ్ కొడాలి, సతీష్ కొమ్మన, సతీష్ కోటపాటి, సుధీర్ చింతమనేని తదితరులు ఈ డ్రైవ్‌కు హాజరయ్యారు.

# న్యూజెర్సీలో గీతాగాన ప్రవచనం

న్యూజెర్సీలోని నార్త్ బ్రూసివిక్‌లో ఉన్న 'సాయి పరివార్ మందిరం'లో భగవద్గీతా ఫౌండేషన్ వ్యవస్థాపకులు, గీతాగాన ప్రవచన ప్రచార కర్త డా. ఎల్.వి. గంగాధరశాస్త్రి గీతాగాన ప్రవచనం ఘనంగా జరిగింది. ఉత్తర అమెరికా తెలుగు సంఘం, సాయి పరివార్ సంస్థలతోపాటు, ధార్మిక వరేణ్యుడైన శ్రీ ఊటుకూరి ప్రసాద్ నిర్వహణలో జరిగిన ఈ గీతా సత్సంగం కార్యక్రమంలో శ్రీ గంగాధర శాస్త్రి భగవద్గీతా వైభవంపై గాన ప్రవచనం చేశారు.

టీవీ 5 అమెరికాశాఖ సిఇఓ, మన టివి వ్యవస్థాపకులు శ్రీధర్ చిల్లర, 'తానా' ప్రతినిధులు శ్రీమతి లక్ష్మి దేవినేని, రాజా కసుకుర్తి, రామకృష్ణ వాసిరెడ్డి, న్యూజెర్సీ ప్రముఖులు దాము గేదల, ఉపేంద్ర చివుకుల, సత్య నేమాని, సుధీర్ నారెపాలెపు తదితరులు గంగాధరశాస్త్రిని సత్కరించి 'ధార్మిక శిరోమణి' బిరుదుతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 70మందికి పైగా పాల్గొన్నారు.



# Dr. Navaneeta Krishna Gorrepati Backpack Program




TANA president Niranjan Srungavarapu along with donors Suresh Puttagunta, Vishnu V Jampala and Ram Prasad Chilukuri donated 553 backpacks to the entire school students of Gompers Elementary-Middle School in Detroit, MI.

The school principal and special guest US Congressman Hon Shri Thanedar participated in the Dr. Navaneeta Krishna Gorrepati back pack program.

The event was a joyous occasion for the students and numerous students thanked and hugged TANA members while collecting their backpacks.

Niranjan Srungavarapu thanked the school officials and US Congressman Hon Shri Thanedar for participating in this memorable event.






DRIVE
NORTH (MICHIGAN & CANADA)
TANA
BACKPACK DRIVE




BACKPACK DRIVE
TANA


DRIVE
NORTH (MICHIGAN & CANADA)
TANA
BACKPACK DRIVE


TANA

# Kalasala Exams in Michigan & Canada

TANA partnered with the renowned Sri Padmavati Mahila Visvavidyalayam (SPMVV), Tirupati, AP, India, to offer advanced diploma courses in Dance and Music, https://kalasala.tana.org

On September 17th, 2023, Vishnu V Jampala proctored the exams conducted for TANA North (Michigan & Canada) Kalasala students enrolled for the year 2022-2023.






(జ్యోతిష్యరత్న)
శ్రీధర్ గురూజీ గారు

సెల్: (+91)83281 86500
(+91)76618 40946

JMR
జ్యోతిష్యాలయం
(Astrologer)

విద్య, ఉద్యోగం, ప్రేమ, పెళ్ళి, వ్యాపారం, వ్యవసాయం, రియల్ ఎస్టేట్, రాజకీయం, కోర్టు సమస్యలు, ఒత్తిడి, ఆరోగ్య సమస్యలు, సంతానం లేకపోవడం, మనశ్శాంతి, లక్ష్మీ శాంతి, విడాకులు, శత్రుభయం, భార్య భర్తల మధ్య గొడవలు రావడం, నమ్మిన వ్యక్తులు దూరం కావడం లేదా మోసం చేయడం.

ఎటువంటి సమస్యలకైన 100% పరిష్కారం చేయబడును.

# విజయవంతంగా తానా కళాశాల పరీక్షలు










తానా డిఎఫ్‌డబ్ల్యు బృందం సెప్టెంబర్ 16న డల్లాస్‌లో రాజేష్ అడుసుమిల్లి ఆధ్వర్యంలో 'తానా కళాశాల పరీక్షలను' విజయవంతంగా నిర్వహించింది. మొత్తం 90 మంది విద్యార్థులు కూచిపూడి, భరతనాట్యం, సంగీతానికి వివిధ స్థాయిలలో పరీక్షలు రాశారు. యూత్ వాలంటీర్ ప్రనీల్ మండువకు ధన్యవాదాలు. ఈ పరీక్ష ప్రక్రియకు రవీంద్ర చిట్టూరి, పరమేష్ దేవినేని, అరవింద్ ధనేకుల, నాగరాజు తాడిబోయిన, కిరణ్ సహకరించారు.

# 'పాఠశాల' చిన్నారులకు ఉత్తీర్ణత పత్రాలు ప్రధానం

ఉత్తర అమెరికా తెలుగు సంఘం 'తానా' పాఠశాలలో చదివి ఉత్తీర్ణులైన చిన్నారి బాల బాలికలకు డల్లాస్ నగరంలోని ఇర్వింగ్‌లోని మైత్రీస్ మీటింగ్ హాలులో సర్టిఫికెట్ల ప్రధానం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తానా డల్లాస్ రీజనల్ కో-ఆర్డినేటర్ పరమేష్ దేవినేని అధ్యక్షత వహించి కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను పరిచయం చేశారు.

తానా కార్యదర్శి అశోక్ కొల్లా మాట్లాడుతూ తెలుగు చిన్నారులందరికి తెలుగుభాష పట్ల ఆసక్తిని పెంచి, తెలుగుని ఇష్టంగా పిల్లలకు నేర్పించాలనేది తానా పాఠశాల లక్ష్యమని తెలిపారు.

పాఠశాల చైర్మన్ నలజుల నాగరాజు మాట్లాడుతూ ఆన్-లైన్ పద్ధతిలో నిర్వహిస్తున్న పాఠశాల తరగతులకు 2200 మంది చిన్నారులు హాజరవుతున్నారన్నారు. బాలబాలికల కోసం వాళ్ల స్థాయి కనుగుణంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ సహకారంతో తెలుగు వాచకాలు రూపొందించి, సమర్ధులైన ఉపాధ్యాయుల చేత పాఠ్య బోధన చేయిస్తున్నామన్నారు. తెలుగు పలుకు, తెలుగు అడుగు, తెలుగు పరుగు మరియు తెలుగు వెలుగు వాచకాలు పిల్లలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని, తల్లిదండ్రులు ఇస్తున్న ప్రోత్సాహం, సహకారం మరువలేనిదన్నారు.

ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన ప్రముఖ కవి, విశ్రాంత తెలుగు అధ్యాపకులు డా. బీరం సుందరరావు మాట్లాడుతూ బాలబాలికలు తమ మాతృభాష తెలుగును మరింత సులభంగా ఇష్టంగా నేర్చుకునేందుకు పలు సూచనలు చేశారు. నాలుగు స్థాయిల్లో ఉత్తీర్ణత సాధించిన పిల్లల చేత తల్లిదండ్రులు తెలుగు పద్యాలు, పాటలు, కవితలు, పొడుపు కథలు, సామెతలు చదవడం ద్వారా మాతృభాష పట్ల గౌరవం పెరుగుతుందన్నారు. జాతి వికాసం భాష పై ఆధారపడి ఉంటుం దన్నారు. స్వదేశం కంటే విదేశాల్లో తెలుగును ఆదరిస్తున్న తల్లిదండ్రులకు బీరం ధన్యవాదాలు తెలిపారు.

డల్లాస్ నగర పాఠశాలలో ఉత్తీర్ణులైన బాల బాలికలకు తానా ప్రతినిధులు సర్టిఫికెట్లు బహుకరించి, అభినందించారు. 2023-24 సంవత్సరానికి ఆయా తరగతుల్లో చేరే బాల బాలికల పేర్లు నమోదు చేసుకొని పాఠ్య పుస్తకాలను అందచేశారు. ఆన్-లైన్‌లో www.paatasala.tana.org ద్వార పేర్లు నమోదు చేసుకోవచ్చు అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఫౌండేషన్ ట్రస్టీ శ్రీకాంత్ పోలవరపు, తానా కమ్యూనిటీ సర్వీసు కోఆర్డినేటర్ లోకేష్‌నాయుడు తానావారు భారతదేశంలో, అమెరికాలో చేపట్టే సేవాకార్యక్రమాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సతీష్ కొమ్మన, రాజేష్ అడుసుమల్లి, సుధీర్ చింతమనేని, అజయ్ గోవాడ, నాగరాజు తాడిబోయిన, కృష్ణ, లావణ్య, గణేష్, గాయత్రి, చైతన్య, శ్రీలాస్య, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




ఈ కార్యక్రమం ఇంత విజయవంతం కావడానికి సహకరించిన శేషా గోరంట్ల, మైత్రీస్ రెస్టారెంట్ మరియు ఇతర స్పాన్సర్లందరికి పరమేష్ దేవినేని ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు.

www.digitaltimes.co

# What's Next For You?



**Leverage Our Digital Marketing Expertise for Your Business Evolution With The times**

- Content Marketing
- Position 0 & Next Gen SEO
- Lead Gen to Door Knocks
- E-commerce Multiplication

Google Partner PREMIER

facebook for business

Microsoft Gold Partner

DIGITAL TIMES

Encinitas, USA; Hyderabad & Bangalore, India | hello@digitaltimes.co

**+91 98480 16666 +1 424-253-0800**

# కొలంబస్‌లో తానా క్రికెట్ టోర్నమెంట్




ఒహాయో వ్యాలీ, కొలంబస్‌లో తానా ఆధ్వర్యంలో మహిళల, పురుషుల క్రికెట్ టోర్నమెంట ఆగస్టు 5వ తేదీన అంగరంగ వైభవంగా, ఉత్సాహంగా జరిగాయి. దీనిలో 42 జట్ల పాల్గొన్నాయి. దీనిలో గెలిచిన జట్లకు ప్రెసిడెంట్ నిరంజన్ శృంగవరపు అభినందనల తెలియచేసారు. ఈ కార్యక్రమాన్ని ఆద్యంతం రవి సామినేని, శివ చావా, సిద్ధు రేవూరు వేణు చావా, రామచంద్ర రేవూరు, వంశీ మద్దులూరి, డిసిసి క్రికెట్ క్లబ్ ఉల్లాసభరితంగ జరిపించి గెలిచిన వారికి $4000 బహుమతిగా అందచేసారు. బాగా ఆడిన మహిళలక చీరలు బహుమతిగా అందచేసారు.






TANA
TANA


Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
సుస్వాగతం
Telugu Association of North America




TANA
TANA
INFUSE ONE



# 2023లో అతిపెద్ద తానా క్రీడా మహోత్సవం

తానా తానా అధ్యక్షుడు నిరంజన్ శృంగవరపు అధ్వర్యములో శశికాంత్ వల్లేపల్లి సమన్వయంతో అమెరికాలో ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారు. అందులో భాగంగా 14 అక్టోబర్ 2023న తానా న్యూ ఇంగ్లాండ్ చాప్టర్ బోస్టన్ సమీపంలోని వెస్ట్బరోలో అతిపెద్ద షటిల్ బ్యాడ్మింటన్ క్రీడా ఈవెంట్‌ను నిర్వహించింది.

195 మంది ఆటగాళ్లతో జరిగిన ఈ గేమ్‌ను 6 రాష్ట్రాల నలుమూలల నుండి 450 మంది వీక్షించారు. కార్యక్రమం ఉదయం 8 గంటలకు ప్రారంభమై తెల్లవారుఝామున 2 గంటలకు వరకు 18 గంటల పాటు కొనసాగింది.




తానా సేవా ఆధారిత సంస్థ. తానా అవసరాన్ని బట్టి సేవాకార్యక్రమాలు ఎలా చేస్తుందో తానా కోఆర్డినేటర్ కృష్ణప్రసాద్ సోంపల్లి వివరించారు. తానా ప్రెసిడెంట్ నిరంజన్ శృంగవరపు మరియు శశికాంత్ వల్లేవల్లి స్వచ్ఛంద కార్యక్రమాలను ఎలా ప్రోత్సహిస్తున్నారో ప్రేక్షకులకు వివరించారు.




రక్తదాన శిబిరాలు, CPR శిబిరాలు, బ్యాక్ ప్యాక్ ప్రోగ్రామ్, ఫుడ్ డ్రైవ్‌లతోపాటు, నిరాశ్రయులకు ఎలా సహాయం చేస్తుందో ఒక్కొక్కటిగా వివరించారు.

నాన్ స్టాప్‌గా 18 గంటలు కొనసాగిన బ్యాడ్మింటన్ గేమ్‌లో తానా ప్రతి ఒక్కరికీ లంచ్, స్నాక్స్ మరియు డిన్నర్ అందించింది. తానా వాలంటీర్లు అవిశ్రాంతంగా పనిచేశారు.

ప్రెసిడెంట్ నిరంజన్ శృంగవరపు, కాళిదాస్ సూరపనేని, సునీల్ పాలినేని, నాచి మరియు సహస్ర లను డేటా సర్వ్ సిఇఒ అనిల్ పొట్లూరి, బోస్టన్ బ్యాడ్మింటన్ సిఇఒ వైవోన్‌లు అభినందించారు.

కాళిదాస్ సూరపనేని, సునీల్ పాలినేని కృతజ్ఞతలు తెలుపుతూ ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అందరూ కలిసి పనిచేయడం చూసి ఈ గేమ్‌లో పాల్గొన్న వారందరూ తానాకు ఆనందంతో కృతజ్ఞతలు తెలిపారు.

**లీడర్‌షిప్ టీమ్:** నిరంజన్ శృంగవరపు, శశికాంత్ వల్లేపల్లి, యెండూరి శ్రీనివాస్.

**కో-ఆర్డినేషన్ టీమ్:** కాళిదాసు సూరపనేని, సునీల్ పాలినేని, నాగ పంచుమర్తి, కె.పి. సోంపల్లి.



**అంపైర్ టీమ్:** శ్రీనివాస్ పరుచూరి నాచి చొక్కలింగం, ప్రశాంత్ ముదుండి, తిరుమల రావు నల్లాని, రమేష్ అయినేని, అజయ్, సహస్ర కొమ్మినేని, ఉమ, హేమాద్రి లెక్కల, వంశీ వడ్రంగి, శ్రీకాంత్ చేబ్రోలు.








ఉత్తర అమెరికా తెలుగు సంఘము
EXIT
4
TANA


GREATNESS
WITNESSED (.)
Telugu Association of North America
TANA
Est. 1977
www.tana.org


ONE OF A KIND, WORLD-CLASS
VILLA PROJECT AT THE MOST EMERGING
LOCATION, KAPULUPPADA, VISAKHAPATNAM.
JUST 7 KMS FROM IT HUB
₹3.1 cr* onwards
Possession by April 2024
62 High-end villas
Villas ranging from 4,002 sq. ft. to 7,435 sq. ft.
11 Acres, 73% Green & open spaces
Tennis, Basket ball, Shuttle courts & Cricket pitch
32,000 sq. ft. clubhouse
Play areas & Outdoor fitness station
*T&C Apply
Scan the code to download our brochure
For more details contact
+91 96903 88888
Kapuluppada, Visakhapatnam
Contact@villaasam.com
Visit www.villaasam.com
VILLAASAM
BY
AUGMENTED REALTY

# రైకో..... కొన్ని సురక్తస్తున్నాయి







# లేడీస్ టైలర్ 4

design:
సత్యసుందరమ్

రాళ్లపల్లి డేట్లు ఎస్వీ వెంకన్నబాబుగారు చూస్తున్నాడు. ఈ సినిమాలో ఒకే ఒక్క సీనైనా చాలా ముఖ్యమైందా రాళ్లపల్లిగారి సీను. బాగా బిజీగా వుండటం వల్ల రాజోలు షెడ్యూలుకి రాలేకపోయినాయనగారి కాల్‌షీటు ఆవేళ దొరికింది. దాంతో మద్రాసు సిటీ పోరూరు దాటేకా కనిపించే ఆ గ్రామాల్ని చూస్తూ ఒకచోట ఆపమన్నాం కారు. రోడ్డుకి ఎడంపక్క గట్టు మీదున్న ఆ పాక చూపించిన హరి, "నువ్వు చెప్పిన ఆ కోయదొర సీనుకి అదేవన్నా మ్యాచ్ అవుద్దంటావా?" అన్నాడు.

"అందమైన ఆ కోనసీమకి ఇక్కడేదీ మ్యాచ్ అవ్వదుగాబట్టి కాస్త అటు ఇటుగ ఏదన్నా ఓకే. దిగు కారు," అంటూ ఆ గట్టెక్కి చుట్టూ చూసేకా, 'మరిక్కడ పెట్టేద్దాం దుకాణం,' అనిపించి మిగతావోళ్లందర్ని రమ్మన్నాను.

ఊళ్లో కలతిరుగుతున్న కోయదొరైన ఆ అడ్డతీగల హనుమంతుకి పట్టపగలు ఆ పాకలో గురకెట్టి నిద్రోతున్న సుందరం కనిపించేటప్పటికి ఎడంచేతిలో ఉన్న ఆ సన్నటి జూకని ఆ సుందరం ముఖంమీదెట్టి అటూ ఇటూ కదిపేటప్పటికి ఏదో పాకినట్టు తిమ్మిరిగా అనిపించినా సుందరంగాడు కళ్లిప్పుతా లేచి కూర్చుని, ఆ కోయోడ్ని చూశాడోలేదో నిద్ర చెడగొట్టేడన్న కోపంతో, "ఎవడ్రా నువ్వు?" అన్నాడు.

కూల్‌గా నవ్వినా కోయోడు, "నీ ముఖంలో లక్ష్మీ కళ ఉంది కానీ, అరచేతిలో దరిద్రం. నీ చూపు వక్రం. నువ్వు తొక్కేది చక్రం," అనేటప్పటికి అర్జంటుగా,

"నేను తొక్కేది చక్రం అన్నావ్. అంటే నేను టైలర్నని నీకెలా తెల్సు," అంటూ షాకైపోయిన సుందరం అదోలాగైపోయేటప్పటికి సినిమా యాక్టర్లందరితో తను దిగిన ఫోటో ఆల్బం చూపించాడు. చూసినా సుందరంలో హుషారు ఇలాగలా లేదు.

అది గమనించినా హనుమంతు అర్జంటుగా ఆడి దగ్గర వందనోటులాగేసి, "కుడితొడ మీద కుంకుడు

గింజంత పుట్టుమచ్చ ఉన్న ఆడపిల్లగానీ నీకు దొరకడం జరిగితే నీ జీవితమింక ఇలాగలాగుండదు. మహారాజ యోగం ఉంది నీకు," అన్న వెంటనే మహారాజు గెటప్‌లో రథంమీద విహారం చేసేస్తున్నట్టు కలలు గనేస్తున్నాడు సుందరం.

గబగబా ఈ జాతకం సీను తీసేశాక యాదూ తీసుకొచ్చినా కామెడీ రథం మీద రాజు గెటప్‌లో ఆ సుందరం విహారం చేసే షాట్లు తీశాం. ఆ తర్వాత బట్టల సత్యం, లింగం, జి.ఎన్. మూర్తి పేకాడ్తుంటే మధ్యలో కొత్త కానిస్టేబులొచ్చే సీను.

తర్వాత రోజు షూటింగ్ అరుణాచలం స్టూడియోలో. తను గురిపెట్టిన ముగ్గురాడోళ్లకీ మచ్చలు లేవు. కానీ ఈలోగానే కంగారుపడి పెళ్లి చేసేసుకుంటాననేసి ప్రామిస్ చేసేశాడు.

ఇంకీళ్లు తలోపక్కనించీ పీక్కుతినడం మొదలెడితే ఇంక మేటర్ బయటపడిపోద్ది అనేసి భయపడ్తున్న టైములో రేవులో లాంచీ దిగిన వెంకటరత్నం జట్కామీదొచ్చేశాడు.

వూళ్లోంచి పారిపోడం తప్ప ఇంకో దారేం కనపడ్డంలేదు.

తనూ సీతారావుడూ సామాన్లు నెత్తిమీదెట్టేసుకుని రేవులో కెళ్లడానికి ఆ సందు మలుపు తిరుగుతుంటే ఆ ఇంటెనక దడిలో ఎవరో ఆడపిల్ల వేడ్నీళ్ల స్నానం చేస్తున్న సౌండ్లు, దాంతోపాటు సాయంకాలం సాగర తీరం అంటూ పాటొకటి.

కుతి ఆగక ఆ దడికున్న పెద్ద కన్నంలోంచి తొంగి చూస్తే ఆ మనిషి ముఖం కనపడలేదుగానీ ఆ కుడి తొడ మీద కుంకుడుగింజంత పుట్టుమచ్చ మాత్రం కనిపించింది.

అంతే. ఇంకెక్కడికెళ్తాడా సుందరంగాడు!

ఈ సీను కూడా తియ్యడం అయిపోయాకా ఇలాగే ఇంకో ఇంటెనక దడిలో స్నానం చేస్తున్న ఆడ మనిషి ఫోటోలు తీస్తున్న లింగాన్ని ఆళ్లాయనొచ్చి నూతిలోకి తోసేసే సీనూ, దాని తర్వాత నడుం విరిగిన లింగం శరీరాన్ని సైకిలు మీద పడుకోబెట్టుకున్న బట్టల సత్యం హాస్పిటలుకి తీసుకెళ్లే షాటు.

వీటితో ఈ సినిమా తాలూకు పేచ్ వర్క్ మొత్తం అయిపోయింది.

*



ప్రభాకరరెడ్డిగారు పంపిస్తే వచ్చినా నిర్మాత జగన్మోహనరావు నా ఎదురుగుండా కూర్చున్నాడు.

చాలాసేపు అతనితో మాటాడేకా వెనకటికి అనుకున్న ఆ గాలికొండపురం రైల్వేగేటుగానీ మొన్న రాజోలులో రాసుకున్న నళినీ ఆంటీ ఫోనొచ్చిందిగానీ చెపుదామనుకుంటే సుహాసినిలాంటి మార్కెట్‌లో వున్న హీరోయిన్‌తో మంచి సెంటిమెంటల్ డ్రామా సినిమా వాళ్లకిష్టమని అర్థమైంది.

ఆ మర్నాడు ఈ రెండు రోజుల షూటింగ్ తాలూకు రషెస్ వచ్చేటప్పటికి మార్క్ చేసి రీల్లో జాయిన్ చేయడానికని ఎడిటింగ్ రూమ్‌కి బయల్దేరాను.

టకటకా మొత్తం ఎడిటింగ్ అయిపోందిగానీ లెంగ్త్ చూస్తే చాలా తక్కువ. పదకొండు వేల చిల్లరొచ్చింది. ఇన్ని సీన్లు తీశాను గదా అనుకుంటుంటే, "అన్నీ స్పీడే కదా ఎక్కడ నిలబడనిచ్చావు ఆర్టిస్టుల్ని?" అన్నాడా హరీ అనుమోలు.

"ఔనౌను చెమటకి ఆళ్ల చొక్కాలు, జాకెట్లూ ఓ పక్కనించి తడిసిపోతున్నా స్పీడు డైలాగులు, స్పీడు కామెడీ," అన్నారు ఇంకో నిర్మాతైన శాయిబాబుగారు. ముగ్గురు ప్రొడ్యూసర్లతోనూ చాలాసేపు మాట్లాడేకా,



'ఇంక చేసేదేంలేదు మిగిలిన పోస్ట్ ప్రొడక్షన్ పన్లు చెయ్యడం తప్ప,' అనుకుంటూ లేచేను.

షూటింగ్ తర్వాత నాకు అసలు సిసలైన పని ఎడిటింగ్ అయితే దాని తర్వాతది డబ్బింగ్.

ఎగ్మూర్ మ్యూజియం ముందున్న ఆ పాత తమిళ్ ఆర్టిస్టూ, మలయాళం హీరో మోహన్‌లాల్‌కి మామగారైన బాలాజీగారి సుజాతా థియేటర్‌లో డబ్బింగ్.

చాలామంది డైరెక్టర్లు బిజీగా ఉండడంవల్లేమో ఈ డబ్బింగ్ పని అసిస్టెంట్లకి అప్పగించేస్తున్నారు. కానీ ఇక్కడ సినిమాని ఎంత ఇంప్రొవైజ్ చెయ్యొచ్చో అనుభవం మీద తెల్సుకున్న నాకు చాలా ఇష్టమైన పనీ డబ్బింగ్ చెప్పించడం. జ్ఞాపకం చేసుకుంటే మన్మధలీల సినిమాలో కమలహాసన్‌కి ఎంత బాగా డబ్బింగ్ చెప్పారా మ్యూజిక్ డైరెక్టర్ చక్రవర్తిగారు! అసలు ఎస్పీ బాలుగారు వేరే భాషల్లో పెద్ద పెద్ద హీరోలు సరే సీతాకోకచిలకలో కార్తిక్‌లాంటి కుర్ర హీరోలక్కూడా ఎంత గొప్ప జీవం పోసేరూ! వీళ్లందరి కంటే ముందు శివాజీ గణేశన్‌కి డబ్బింగ్ చెప్పిన కొంగర జగ్గయ్యగారు!

అసలాయన డబ్బింగ్ చెపుతున్నప్పుడు చూడ్డానికే చాలా బాగుండేదంట. అదెలాగంటే తక్కినోళ్లలాగ స్క్రిప్ట్ మీద కనిపించే తన క్యారెక్టర్‌కి మట్టుకే డబ్బింగ్ చెప్పడంగాకుండా మిగతా క్యారెక్టర్లకి చెప్పేవాళ్లు కూడా తన చుట్టూ ఉండాలనేవారంటాయన. అసలప్పుడే అసలు థ్రిల్లు అని వాదించే ఆయన చెప్పింది సబబే అనిపించింది. ఇప్పుడు వెనక్కొస్తే డైరెక్టర్లే కాదు, కో డైరెక్టర్లూ, అసిస్టెంట్లు కూడా డబ్బింగులు బాగా చెప్పించగలరు అని చెప్పడానికి మంచి ఉదాహరణ ఆనాడు ప్రసాద్ స్టూడియో టాప్ థియేటర్‌లో శంకరాభరణం సినిమాకి నండూరి విజయ్ డబ్బింగ్ చెప్పించిన పద్ధతి అలాంటిలాంటిది కాదు.

సరే చెప్పుకుంటూ పోతే, చాలా ఉన్న చరిత్ర పక్కనపెట్టేసి ఈ లేడీస్ టైలర్ డబ్బింగ్ విషయానికొస్తే మెయిన్ హీరోయిన్ అర్చనకి డబ్బింగ్ జానకి చెల్లెలు

లక్ష్మి, వై. విజయకి విజయబాల, దీపకి గౌరీప్రియ, కర్ణకి స్వామి, ఆ వైజాగు జి.ఎన్. మూర్తికి తారాకృష్ణ. వీళ్లంతా డబ్బింగ్‌లో ఎక్స్‌పర్ట్స్.

ప్రతిరోజూ పొద్దుట మొదలయ్యే ఆ డబ్బింగ్ కార్యక్రమం ఒక పండగే నాకు. ఆర్టిస్టులు లాంగ్ షాట్స్‌లో ఉన్నపుడు యాడ్ చేస్తున్న పంచ్‌లు తెగ నవ్విస్తున్నాయి థియేటర్లో జనాన్ని.

నీలం చొక్కాని ఆడోళ్ల ధ్యాసలో పడ్డ ఆ సుందరం జాకెట్లా కుట్టేసినప్పుడు, దాన్ని తొడుక్కున్న బట్టల సత్తిగాడి ఏడుపు మూడు నాలుగు టాక్స్‌లో మూడు నాలుగు స్థాయిల్లో రికార్డ్ చేసి మిక్స్ చేసినపుడు సౌండ్ మిక్సర్ దగ్గర కూర్చున్న ఆ తమిళ్ సౌండ్ ఇంజనీర్లు కూడా పగలబడి నవ్వుతున్నారు. షూటింగప్పుడు లాంగ్‌షాట్‌లో ఉన్న ఆర్టిస్టుకి ఆ క్షణంలో జోకేం తట్టక ఏదోటి చెప్పెయ్యండి డబ్బింగ్‌లో చూసుకుందాం అనేసి ఇక్కడ మారుస్తున్నప్పుడు వింటున్న జనాల నవ్వులే నవ్వులు.

ఇలాగ చాలా టైము తీసుకుని చేస్తున్న లేడీస్ టైలర్ డబ్బింగ్‌కి ఎక్కడలేని కళ వచ్చేస్తుంది. ఈ పని మొత్తం పూర్తయిన వారంరోజుల తర్వాత డబ్బింగ్ డైలాగ్ సింకర్‌నైజేషన్ పూర్తయిందని కబురొచ్చింది ఎడిటింగ్ రూమ్‌నించి.

ఆవేళ పొద్దుట వెళ్లిన నేను ఫ్రేమ్ ట్రిమ్మింగ్ చెయ్యడం అయ్యాకా ప్రొడ్యూసర్స్‌తోపాటు మిగతా మా జనాల్ని కూడా పిల్చి వేసిన ప్రొజక్షన్‌కి ఇంతా అంతా కాని రియాక్షన్.

నా దగ్గరకొచ్చిన యాదు, "ఇంకా రీరికార్డింగ్ అవ్వకుండానే ఇంత బాగుందేంటండీ?" అంటుంటే నిర్మాతల్లో ఒకడైన శాయిబాబుగారు, "ఇలాగ సినిమా రిలీజ్ చేసేసినా బానే వుంటుంది," అన్నారు.

ఆ నవ్వుల్ని వాళ్లతో పంచుకుంటున్న నేను ప్రసాద్ స్టూడియో కెళ్తే చాలా టైము పడ్తుందంటున్నాడు కళ్యాణం. ఆళ్వార్‌పేటలో వున్న ఆ ప్రొడక్షన్ ఆఫీసు కెళ్లి, "మరెలాగ?" అంటూ ప్రొడ్యూసర్లతో డిస్కస్ చేస్తుంటే సాయంత్రం షోకి థియేటర్ రెడీగానే వుందంటూ ఆండాళ్ ప్రివ్యూ థియేటర్నించి ఫోను.

విన్న నేను, "ఇదేంటీ?" అన్నాను.

"సాయంత్రం షో వేస్తున్నాం. మన కార్టూనిస్టు జయదేవ్‌బాబుగారూ వస్తున్నారు," అన్నారు రవికిషోర్ గారు.

"ఇంకా ఆరార్ అవ్వకుండా షో ఏంటీ?" అన్నాను.

"ఇలాక్కూడా చాలా బాగుంది సార్," అన్నాడు తమ్ముడు సత్యం.

"నిన్నే చెప్పాంగదా ఇలాక్కూడా పబ్లిక్ రిలీజ్ చేసెయ్యొచ్చనీ," అన్నాడు శాయిబాబుగారు.

ఆ సాయంత్రం ఆండాళ్ థియేటర్‌కెళ్లేటప్పటికి హౌస్‌ఫుల్. ప్రొజక్షన్ మొదలైంది.

చూస్తున్న జనాల నవ్వులు. డబ్బింగ్ థియేటర్లో యాడ్ చేసిన జోకులకి మరీ నవ్వుతుంటే చూస్తున్న నేను చాలా నేర్చుకుంటున్నాను. మళ్లీ నార్మల్ విజ్‌డమ్ ఇల్లీలాయిడ్, చార్లీచాప్లిన్, లారెల్ అండ్ హార్డీ గుర్తుకొస్తుంటే నాలో సడెన్‌గా పుట్టిన ఈ కామెడీని ఇంప్రొవైజ్ చెయ్యడానికి వీళ్ల సినిమాలే కారణం అనేసి బలంగా అనిపిస్తుంది.

రీరికార్డింగు, సౌండ్ ఎఫెక్ట్‌తో మిక్సింగ్ చెయ్యని ఆ లేడీస్ టైలర్ ప్రొజక్షన్లు ఆవేళ్టినించీ పడతానే ఉన్నాయి అప్పుడప్పుడూ.

*

ఆ మధ్యాహ్నం సిట్టింగ్. ఆ భరణి నాకు చదివి వినిపిస్తుంటే పెద్దగా ఎక్కడంలేదు.

అదే చెప్పాను చివర్లో.

"మాకైతే ఈ వెర్షన్ చాలా నచ్చింది. నువ్వడిగిన ఆ డ్రామా బాగా ఉంది. మరేం చేద్దామంటావ్?" అన్నారు సత్యంగారు.

ఏం చెయ్యాలో నేచెప్పేది చెప్పాక భరణి భుజ మ్మీద చెయ్యేసినా సత్యంగారు, "బెంగుళూరులో వేసిన ఆర్డరు ఫైల్ చేసి పెట్టండి చూద్దాం," అన్నారు.

ఈలోగా నా దగ్గరకొచ్చిన ప్రొడ్యూసర్‌గారు, "హీరోయిన్ పేరు సుహాసిని అంటున్నారు గాబట్టి సినిమాకి లాయర్ సుహాసిని అని పేరు పెడితే బాగుంటుంది సార్," అన్నారు.

"ఎందుకు బాగుంటదీ?" అన్నాను.

"మాకు బిజినెస్ సైడు బాగుంటది," అన్నారు.

"ఐతే రిజిస్టర్ చేయించండి," అన్నాను.

*

దుక్కిపాటి మధుసూదనరావుగారు ప్రొడ్యూసరు, సింగీతంగారు డైరెక్టరు, కెమెరామేన్ హరి అనుమోలు అమెరికా అబ్బాయి సినిమా పేరు.

షూటింగ్ కోసం డెట్రాయిట్, ఫ్లింట్, చికాగో ఇవన్నీ వెళ్లి వెనక్కొచ్చిన హరి, ఎయిర్‌పోర్ట్ నించి సరాసరి ఇంటికొచ్చేటప్పటికి "ప్రయాణం ఎలా జరిగిందండీ?" అంటూ అడగాల్సిన వాళ్లావిడ భాను చాలా చిరాకు పడిపోతూ మాటాడ్తుంది. ఏం చేస్తున్నా, ఏం మాట్లాడ్తున్నా, ఆఖరికి అన్నం పెడ్తున్నప్పుడు కూడా చిరాకు, కోపమే. అదంతా చూస్తూ, 'ఏదో అయ్యింది మొత్తానికి,' అనుకున్న మనోడు అరడజనుసార్లు అడిగేటప్పటికి రుసరుసమంటూ లోపలికెళ్లి ఒక ఉత్తరం తీసుకొచ్చి అతని వళ్లో పారేసెళ్లింది.

విప్పిన ఆ హరి అనుమోలికి హ్యాండ్ రైటింగ్ బానే ఉందనిపించి మరి చదవడం మొదలెట్టాడు.

ప్రియమైన హరిగారికి విశాలాక్షి వ్రాయునది.

మేము క్షేమం. మీరెప్పటికీ క్షేమంగా ఉండాలని మా సత్తేలమ్మకి దణ్ణం పెట్టుకుంటున్నాను.

ఇన్నాళ్లూ మా వూళ్లో ఇంత సందడి చేసేసి వెళ్లిపోయాక మా ఊరు ముఖ్యంగా మా వీధంతా బోసిపోయింది. మీరంతా చేసిన అల్లరి గురించి తెగ మాట్లాడుకుంటున్నాం.

నేనైతే ఇంక మీ గురించే. మీవోళ్లంతా నాతో చాలా ఇష్టంగా మాట్లాడేవారుగానీ, మీరసలు మాట్లాడిందేలేదు. లాస్ట్ రోజుల్లో బానే మాట్లాడారు గానీ ఈ లోపల మీ షూటింగయిపోయింది. ఎన్ని చెప్పండి మీమీద ఇంతా అంతా గానంత ఇష్టం నాకు. పుట్టి బుద్ధి ఎరిగాక మిమ్మల్ని ఇష్టపడినంత ఇదిగా ఇంకెవర్నీ ఇష్టపడలేదంటే నమ్మండి అంటూ మొదలెట్టి అతనిమీద తనకున్న ఇష్టం గురించీ ఇంతా అంతాగానంత ఇదిగా రాసేసిందా వరంగారు.

చదివి అదోలాగయిపోయినా హరీ అనుమోలు కూర్చున్న కుర్చీలోంచి జారబడి కూర్చునుండి పోయే



టప్పటికి అక్కడున్న గాడ్రేజ్ చెయిర్ని బర్రుమంటూ చప్పుడొచ్చేలాగ అతని ముందుకి లాక్కుని కూర్చున్న ఆ భార్య భాను మరైతే ఇప్పుడు మీరేవంటారిప్పు డన్నట్టు చూస్తుంది.

అయోమయంలో పడిపోయినా హరికి అసలేం మాట్లాడాలో అర్థంగాటం లేదు. 'అసలెవరా విశాలాక్షి,' అనుకుంటా ఒకటే ఇదవుతుంటే విని నవ్వుకున్నాను.

*

నుంగంబాక్కం సుబ్బారావు ఎవెన్యూలో ఉన్న ఒకనాటి ఆ అందాల కథానాయిక జయభారతిగారి పెద్ద మేడలో ఈ లాయర్ సుహాసిని షూటింగ్.

పొద్దుటే లొకేషన్‌కి బయల్దేరిపోయిన నేను ఇప్పుడు తియ్యబోయే సీను గురించి కాకుండా చూడ బోయే జయభారతి గురించెక్కువ ఆలోచిస్తున్నాను.

మౌంట్‌రోడ్లో మలయాళం సినిమాలు మట్టుకే ఆడే ఆ న్యూ ఎలిఫెస్టోన్ థియేటర్లో ఎన్ని సినిమాలు చూశాను! ఎక్కువ ఈ జయభారతి చేసిన సినిమాలే. ఐ.వి. శశి డైరెక్ట్ చేసిన ఆ కామిని సినిమా ఎన్నిసార్లు చూశాను! శృంగారనాయిక అయిన ఆ జయభారతి నిపుడు చూడబోతున్నానా? అనుకుంటూ కారు ఆ గార్డెన్ లోపలున్న మేడ ముందు ఆగేక దిగాను.

ఏ గదిలో ఏ సీను తియ్యాలి అనుకుంటూ ఆ ఇల్లంతా కలతిరుగుతున్న నా వెనకున్న ప్లాను ఏ గదిలోంచన్నా ఆ జయభారతి వస్తుందని.

అలా తిరుగుతుంటే ఆళ్లమ్మొచ్చిందిగానీ ఆ జయభారతి రాలేదు.

తలుపేసేసున్న ఒక గది చూపిస్తూ, "ఇది మా అమ్మాయి గది. ఇంకా లేవలేదు," అన్న ఆళ్లమ్మ తలుపులు తెరిచున్న ఇంకో గది చూపిస్తా, "ఇది నా గది," అంది.

చిరాగ్గా చూసిన నేను అక్కడ్నించి కదుల్తుంటే ఈ సినిమాతో కెమెరామెన్‌గా ఛాన్సిచ్చిన రఘు, ఆప రేటవ్ కెమెరామెన్ సుబ్బారావు వెనకాలే నడుస్తున్నాడు. ఈలోగా లేత నీలంచీర కట్టుకున్న ఆ సుహాసిని నవ్వుతూ కారు దిగింది. కాస్సేపటికి భానుచందర్ కూడా వచ్చాడు.

భర్తతోపాటు తను కూడా లాయరైన ఆ సుహాసిని క్లయింట్‌కి రాసే లెటర్ టైప్ చేసే శీను.

ఆ రెమింగ్టన్ టైప్‌రైటర్ ముందు కూర్చున్న సుహాసిని టైప్ చేస్తుంటే చూస్తున్నాడా భర్త.

టైప్‌రైటర్ సిలెండర్లోంచొస్తున్న ఆ కాయితం మీద తన పెదాలు ముద్దుపెట్టిన లిప్‌స్టిక్ మార్కు, ఐ లవ్ యు అక్షరాలూ టైపయ్యి వస్తుంటే విచిత్రంగా చూస్తున్నాడతను.

ఆ రొమాంటిక్ సీను తీసి గదిలోంచి బయటి కొచ్చిన నేను జయభారతి గది దగ్గరకొచ్చి చూస్తే తాళమేసి ఉంది.

"ఇదేంటీ?" అన్నాను వాళ్లమ్మకేసి చూస్తూ.

"మన షూటింగున్న ఈ పదిరోజులూ మీకు డిస్టర్బెన్సెందుకని కేరళలో ఉన్న మా గ్రామం నిలం బూర్ వెళ్లింది," అంది.

"తిరిగెప్పుడొస్తుంది?"

"మీ షూటింగవ్వడానికి ముందురోజు."

చాలా చిరాకుపడుతూ ఆవిడ్ని చూస్తూ ముందుకి నడుస్తుంటే లోపలికొస్తున్న ఆలాపన ప్రొడ్యూసర్ పెళ్లకూరు అమరేంద్రరెడ్డిగారు కనిపించారు. ఆలాపన సినిమా ఫ్లాపయినా హీరో మోహన్ ఉండటం వల్లొచ్చిన తమిళ్ డబ్బింగ్ రైట్స్ డబ్బు వల్ల బానే రికవరయ్యేరంట. అయితే తర్వాత తీసిన సినిమా బాగా దెబ్బ కొట్టిందంట. 'మళ్లీ మీతోనే మా సినిమా,' అంటూ తిరుగుతున్నారాళ్లు.

"నమస్కారం అమరేంద్రరెడ్డిగారూ. ఏంటి విశేషాలూ?" అన్నాను.

"మళ్లీ మీతో సినిమా మొదలైతేనే విశేషాలుం టాయి," అన్నారాయన పక్కనెప్పుడూ ఉండే ఆ జగన్మోహన్‌రెడ్డిగారు.

నవ్వేసిన నేను "అలాగలాగే... చెప్పండి ఏవన్నా పనుండి వచ్చారానాతో?" అన్నాను.

"ఈసారి మనం కల్సినప్పుడు రిజిస్టర్ చెయ్య డానికి మన కొత్త సినిమా టైటిల్ చెపుతాను," అన్నారు.

''ఔనుగదా?'' అంటూ కళ్లు మూసుకుని అయితే, 'ఇవ్వాళ మంచిరోజంట రిజిస్టర్ చేయిం చెయ్యండి,'' అన్నాను.

''చెప్పండి ఏంటీ టైటిలు?'' అంటూ చాలా ఆత్రంగా చూస్తున్నారా అమరేంద్రరెడ్డిగారు.

''మళ్లీ అరకులోయలోనే మన సినిమా షూటింగ్,'' అన్నాను.

''అలాగే... రిజిస్ట్రేషన్ కోసం సినిమా టైటిల్ చెప్పండి.''

''నవంబరు 13 రాత్రి.''

''సరే,'' అంటా వెళ్లిపోయినాళ్లు, ''మావాళ్లంతా టైటిల్ బాగుందంటున్నారు. రిజిస్ట్రేషన్ చెయ్యడమే కాదు ఆంధ్రజ్యోతిలో యాడ్ కూడా ఇచ్చేస్తున్నాం,'' అంటా శేషయ్య అనే వాళ్ల క్యాషియర్‌తో కబురు చేసేరు.

ఇంతలో కారు దిగిన భరణి సరాసరి నా దగ్గర కొస్తే, ''ఇప్పుడు తీసే సీను చదవండి,'' అన్నాను.

''అలాగే'' అంటా తలూపినతను... ''నేనొస్తుంటే ఆటోలో ఎదురైన మా రాళ్లపల్లిగారు మీకోమాట చెప్ప మన్నారు,'' అన్నాడు.

''ఏ మాట?''

''జెమినీ సర్కిల్ దగ్గర ఆలాపన సినిమా ప్రొడ్యూ సర్లు ఎదురయ్యారంటాయనకి,'' అన్నాడు భరణి.

''అవును. ఫిలిం ఛాంబర్ కెళ్తున్నారాళ్లు,'' అన్నాను.

''రిజిస్టర్ చెయ్యబోయే టైటిల్ ఆయనకి చెప్పా రంట,'' అన్నాడు.

''ఎలాగుందన్నారు? నచ్చిందంటా మీ గురువు గారికీ?'' అన్నాను.

''నచ్చడం మాట సరే... అసలా టైటిలెందుకు పెట్టారు, నేనొచ్చి మాటాడతాను ముందు అర్జంటుగా కేన్సిలు చేయించమను అన్నారు. ఆ పని మీరు చేసే దాకా మీకు గుర్తు చేస్తూ వుండమన్నారు,'' అన్నాడో లేదో ఆ అరకులోయలో ఉండే ఆ మనిషి గుర్తు కొచ్చింది నాకు.

నెమ్మదిగా కళ్లు మూసుకున్న నేను, 'అదో సస్పెన్స్ స్టోరీ,' అనుకుంటా, ఇప్పుడు షూట్ చెయ్య బోయే సీను ఫైల్లోంచి తియ్యమని అసిస్టెంట్ డైరెక్టర్ని పిల్చి ప్యాడ్ పట్టుకు రమ్మన్నాను.

''పెళ్లి చేసుకున్న సుహాసినిని ఇంటికి తీసుకొచ్చిన భానుచందర్‌తో తల్లి గొడవపడే పెద్ద సీను. మొత్తం ఆర్టిస్టులంతా ఉన్నారు,'' అంటా తను చదువుకోడం మొదలెట్టేటప్పటికి అసిస్టెంటు తెచ్చిన ప్యాడ్ మీద, ''వెన్నెలరాత్రులలో, కోణార్క దేవాలయ ప్రాంగణంలో సస్పెన్స్ సరోవరంలో తరంగించిన ప్రణయ కావ్య కథనం. ఇది హరిత చరితం, ముదిత రసితం, లలిత లలితం,'' అంటా ఆ నవంబర్ 13 రాత్రి యాడ్ పైన వెయ్యడానికి క్యాప్షన్ రాసి చదువుకున్నాకా ఆ భరణి గారు మొదలెట్టిన ఆ సీన్ వినిపించే పని పూర్తయ్యింది.

అత్తగారి క్యారెక్టరు ఎస్. వరలక్ష్మిగారు వేస్తున్నారు. ఇప్పుడు సీన్లో తను కట్టుకునే చీర ఇస్త్రీ చేసి దోబీతో పంపమంటా ప్రొడక్షన్ వాళ్లకి ఫోన్ చేసేరావిడ.

ఆ పెద్ద సీను చదువుకుంటుంటే, ''షాట్ రెడీ,'' అన్నాడా కొత్త కెమెరామేన్ సుబ్బారావు.

'ఆ వరలక్ష్మిగారు ఇంటికాడ చీర కట్టుకుని బయల్దేరి రావడానికి చాలా టైము పడ్తుంది,' అను కుంటున్నాను.

పన్నెండున్నర దాటేకా ఆ ఇంటి ముందాగిందా కారు. పంపిన చీర ఒంటిమీద చుట్టుకు దిగిన వరలక్ష్మి గారు నవ్వుతా, ''టైలరు టాకాలు వెయ్యాలి లోపలికెళ్లి కట్టుకునొస్తాను,'' అనేసి ఆ మేడ మెట్లెక్కుతుంటే ఈవిడీ చీర కట్టుకుని తిరిగి రావడానికెంత టైమవుద్దో లెక్కగట్టి చెప్పమని ఆర్ట్ డైరెక్టర్ యాదూ నడిగితే గంటకి ఏమాత్రం తక్కువవ్వదన్నాడు.

అతను జాతకం చెప్పినట్టే బ్రేక్ తర్వాతే షూట్ మొదలైంది. సీన్ చెప్పడానికెళ్లిన భరణిగారితో, ''ఇంత పెద్ద డైలాగు చెప్పడం కష్టం. ట్రిమ్ చేసుకో,'' అనావిడ నవ్వుతూ వుంటే ఇంకా చేసేదిలేక తిరగరాస్తున్నాడు భరణి.

ఆవేళ్టికా సీనయ్యింది.

ఆ వరలక్ష్మిగారు పొద్దుటే రాదని అర్థమయి పోడంతో మల్లిఖార్జునరావు, సంధ్య, జి.ఎన్. మూర్తిల మీద వంటగదిలో సీన్ తియ్యడం మొదలెట్టేను.

పన్నెండు గంటల తర్వాత వచ్చిన వరలక్ష్మిగారితో అబ్బాయిగారు కోడలికి నగలు కొన్నారని ఆ వంటోడు మల్లిఖార్జునరావు చెప్పడం, నిజమాఁ? అంటా వెళ్లి భర్త ప్రభాకర్‌రెడ్డిగార్నడగడం, ఆ తర్వాత కింద సోఫాలో కూర్చున్న విలన్ ప్రసాద్ ఆ వరలక్ష్మికి పరిచయం అవ్వడం ఇలా ఆ ఇల్లంతా తిరుగుతుంది సీను.

సాయంత్రం ఆ షూటింగ్ స్పాట్‌కొచ్చిన నిర్మాత రవికిషోర్‌గారు, "ఆరార్ డేట్స్ కోసం మీరా రాజాగారి థియేటర్ కెళ్తే బావుంటదిగదా?" అన్నారు.

ప్రసాద్ స్టూడియోకెళ్లి ఆ కళ్యాణాన్ని కలిసొస్తా కంపోజింగ్ రూమ్ ముందు తెల్ల సోఫాలో కూర్చున్న ఆ తెల్ల ఇళయరాజాగారికి నమస్కారం పెట్టేను.

నవ్వినాయన ఈవేళ పాట రికార్డింగ్ చెయ్య బోతున్న ఆ మలయాళీ డైరెక్టర్ సత్య నందికాడ్‌ని పరిచయం చేశారు.

నాలాగే పందొమ్మిది వందల ఎనభై రెండులో డైరెక్టరైన ఆ సత్యన్‌ది కేరళలో ఉన్న అందికాడ్ అనే గ్రామం. ఎప్పుడూ వాళ్లూళ్లో వ్యవసాయం చేసుకుంటా స్క్రిప్టు ఆలోచించే సత్యన్ అది పూర్తయ్యాకా కొచ్చిన్ వచ్చి సినిమా మొదలెడ్తాడు. అది పూర్తయి రిలీజ్ అయ్యేక కొండల్లో ఉన్న వాళ్లూరు వెళ్లిపోయి మళ్లీ వ్యవసాయంలో పడిపోయి కొత్తకథ ఆలోచించడం మొదలెడతాడు.

కథ అయ్యాకనే వెనక్కి తిరిగి చూసేది. వింటుంటే సినిమా అయిపోయాక అతను ఊరెళ్లి పోయి వ్యవసాయం చేసుకుంటూ స్క్రిప్టు ఆలోచించు కోడం బాగుంది అనిపించింది.

నా గురించి నాలుగు ముక్కలేవో చెప్పుకున్న నేను, "ఇప్పుడు షూట్ చేస్తున్నది నుంగంబాక్కంలో వున్న జయభారతి ఇంట్లో," అన్నాను.

"అలాగా!" అంటా, "ఆవిడ చేసిన కామిని సినిమా చూశారా?" అన్నాడు.



కారెక్కి లొకేషన్‌కొస్తా ఇప్పుడు మేడమెట్ల మీద తియ్యబోయే సుహాసిని, భానుచందర్ సీను గుర్తుకి రాకుండా దానికి బదులు ఆ ఇదా ఇవడెవరై సినిమాలో స్నానంచేసి జాకెట్లేకుండా హీరో సోమన్‌కి కనిపించే ఆ జయభారతి గుర్తుకొస్తుంది. ఆ మనిషి చూపూ, ఆ కలలుగనే కళ్లు, ఆ నాణ్యమైన నడకా గుర్తు కొస్తున్నాయి.

షూట్ చేస్తూ వుంటే ఆ ఇంట్లో సీన్లు అయిపో వస్తున్నాయి. చాలా బిజీగా వున్న సుహాసినిచ్చిన డేట్లు అయిపోడంతో రేపు అరుణాచలం స్టూడియోలో పి.ఎల్. నారాయణ, సంగీత, పిల్లల మీద సీను చేద్దాం అనుకుంటుండగా, ఎల్లుండి నించి మీ లేడీస్ టైలర్ ఆరార్ చెయ్యడానికి రేపు సాయంత్రం ఇళయరాజా గారు చూస్తారు. ప్రొజక్షన్ ఎరేంజ్ చెయ్యమంటా ఆ కళ్యాణం దగ్గర్నించి కబురు.

ఆండాళ్ థియేటర్లో ఎరేంజ్ చేసిన డబుల్ పాజిటివ్ షో చూసిన ఇళయరాజాగారు, "ఇంతకు ముందు సినిమాల్లా కాకుండా డైలాగ్ చాలా ఎక్కు వుంది గదా ఇందులో?" అన్నారు.

"ఔను. గోదావరి జిల్లాల శ్లాంగ్ డైలాగ్," అన్నాను.

ఇంతలో వచ్చి నిలబడ్డ కళ్యాణంతో, "ప్రత్యే కించి చెప్పాల్సిన ఇన్‌స్ట్రుమెంట్స్ లేవు," అనేసి కారెక్కి వెళ్లిపోయేరు.

ఆ ఇన్‌ఛార్జ్ కళ్యాణం చెప్పినట్టు ఆ మర్నాటి నించీ రీరికార్డింగ్ మొదలవ్వలేదు. "రాజాగారికేదో

పర్సనల్ పనుంది ఈవేళ. థియేటర్‌తోపాటు బాలూ గారి డేటుంది. మీ మూడు పాటలూ వాయిస్ మిక్సింగ్ చేసేసుకుంటావా?" అన్నాడు కళ్యాణం.

ఇనాళ్లనించీ ఈ నాగూరు వాయిస్‌తో ఈ పాటలు షూట్ చెయ్యడం, వినడం, అందరికీ వినిపించడం చేసిన మాకు మిక్సవుతున్న ఆ బాలూగారి వాయిస్ కొత్తగా వుంది.

అదయ్యేకా ఆ మర్నాటినించీ మొదలైన ఆరార్ ఎప్పుడూ లేనంత ఫాస్ట్‌గా అయిపోతుంది. కొన్నిచోట్ల చేస్తున్న మ్యూజిక్ వింటుంటే ఫుల్‌గా మా యాస డైలాగ్ వుండటం వల్ల ఈయనకి రీలు అర్థంగాలేదేమో అని కూడా అనిపిస్తుంది.

లంచ్ టైములో చేస్తున్న ఈ లేడీస్ టైలర్ సినిమా గురించి గాకుండా ఇంకా ఏంటేంటో సంగతులు మాట్లాడ్తున్నారా ఇళయరాజాగారు.

చూస్తున్న నాకు ఆయనకీ కామెడీ పెద్దగా నచ్చ లేదేమో అనిపించింది. అసలు విషయం చెప్పాలంటే తక్కిన సినిమాలంత గొప్పగా కామెడీ సినిమాలు ఆయనకి నచ్చవు.

అందుకేనేమో ఆయన చేసే చాలా కామెడీ సీన్లలో మ్యూజిక్ ఉండదు. ఇంకోపక్కనించా లోచిస్తుంటే మొదట్నించీ అనుకుంటున్నదే ఈ యాస డైలాగ్ ఆయనకి అర్థంగాలేదేమో?

ఆవేళ మధ్యాహ్నం లంచ్ బ్రేకప్పుడు నన్ను పిల్చిన రాజాగారు, "నాకో మంచి ఎక్స్‌పీరియన్స్ అయ్యిందీ మధ్య," అన్నారు.



"ఏంటీ?" అన్నాను.

"మలయాళం రైటరూ డైరెక్టరూ అయిన పద్మ రాజన్ గురించి విన్నావా?" అన్నారు.

కళ్లు మూసుకున్న నాకు గుర్తొచ్చేరాయన. ముదురు నీలంరంగు చొక్కా వేసుకున్నాయన ఏవీఎమ్ స్టూడియో ఎడిటింగ్ రూమ్ వరసలో ఉన్న మలయాళీ ఎడిటరైన సంగున్నిగారి రూమ్‌లోంచి బయటికొచ్చి ఆ బ్లాక్ ఎండ్ వైట్ ల్యాబ్ లాన్‌లో కూర్చోడం రెండు మూడుసార్లు చూసేను. అదేంటో విచిత్రం చూసినప్పుడల్లా ఆ ముదురు నీలం చొక్కా తోనే కనిపించేవాడా గెడ్డపాయన.

"నేనడుగుతూ వుంటే అలా కళ్లు మూసుకుంటా వేంటీ?" అన్నారు.

"ఏంలేదు ఆయన్ని గుర్తు చేసుకుంటున్నాను," అన్నాను.

"సరే వినైతే," అంటా, "ఆయన్తో ఈ మధ్య జరిగిన ఎక్స్‌పీరియన్స్ ఒకటి చెప్పనా?" అంటా నా జవాబేం వినకుండా ఆయనే చెప్పడం మొదలెట్టేశారు. "ఆ పద్మరాజన్ డైరెక్టర్‌గా ఒక మలయాళం సినిమా మ్యూజిక్ చెయ్యడానికి కమిటయ్యాను. సినిమా మొత్తం తయారైపోయాక ఎప్పట్లాగే ఆరార్‌కి ముందు రోజు నేను చూడ్డానికి ప్రొజక్షన్ ఏర్పాటుచేశారు. చూసేసి బయటికొచ్చిన నేను నా ముందుకొచ్చి నిలబడ్డ కళ్యాణానికి ఆర్కెస్ట్రాలో కొత్త ఇన్‌స్ట్రుమెంట్సేం కావాలో చెప్పడం మానేసి, "ఇప్పుడు నేను చూసిన ఈ సినిమాకి రెమ్యునరేషన్ ఎంత తీసుకున్నాను?" అన్నాను.

"ఒకసారి చూడాలి," అన్నాడు కళ్యాణం.

"ఎంత తీసుకుంటే అంతా తిరిగి ఇచ్చెయ్యండా ప్రొడ్యూసర్లకి. ఈ సినిమాకి నేను ఫ్రీగా మ్యూజిక్ చేస్తున్నాను. సినిమా అంత నచ్చింది నాకు అని అప్పుడు చెప్పడం మొదలెట్టాను రేపు కావాల్సిన ఎగ్స్ట్రా ఇన్‌స్ట్రుమెంట్లు," అంటా ఆగేరు. మొత్తమంతా విన్న నేను మళ్లీ కళ్లు మూసుకున్నాను.

"సినిమా అంటే అలాగుండాలి వంశీ! నువ్వూ చూడు వీలైతే," అన్నారు.

'తప్పకుండా చూసి తీరతాను,' అనుకున్న నేను నా ఈ సినిమాకి ఆరార్ చేస్తున్న ఈయన ఇప్పుడీ కథ చెప్తున్నారంటే అర్థం ఈ లేడీస్ టైలర్ నచ్చలేదనే గదా? అనుకుంటా లేచి బయటికొస్తుంటే ఎదురైన ఆ మనిషి నమస్కారం పెట్టేడు.

మరింకెలాంటి చర్చలూ, సంగతులూ లేకుండా ఆరార్ పని జరుగుతుంటే నన్ను కలవడానికని సుబ్రమణ్యంరాజు అనే ప్రొడ్యూసరొచ్చారు. *గాలికొండ పురం రైల్వేగేటు* కథ సినిమా తీద్దామనేది ఆయన కోరిక అంట. అందులో కామిని వేషం సిల్కుస్మిత వెయ్యాలంట.

మ్యూజిక్ ఈ ఇళయరాజాగారే ఉండి తీరా లంట. ఇలాగ చాలా కండిషన్లు పెట్టేస్తున్నాయన మేం కూర్చున్న ఆ కన్సోల్ రూమ్‌లోకి రాజాగారు రావడంతో లేచి నిలబడ్డారు.

ఆ రాజుగార్ని, ఈ రాజాగారికి పరిచయంచేసి, "*గాలికొండపురం రైల్వేగేటు* అంటే ఆ మధ్య మధురై నించి మా పణ్ణాయపురం మనం కారులో వెళ్తున్నప్పుడు చెప్పావుగదా దీనిగురించీ?" అన్నారు రాజాగారు.

"అవును ట్యూన్స్ కూడా కంపోజ్ చేశాంగదా?" అన్నాను.

"ఔనౌను," అంటా మొదలెట్టినా లేడీస్ టైలర్ ఆరార్ చేస్తుంటే వింటా వస్తున్నాను.

అలా ఆఖరిరోజుకొచ్చేసింది. క్లైమాక్స్ సీను చివర్లో ఆ సుజాతకి సుందరం దగ్గరయ్యేటప్పుడు గొప్ప ఫీల్‌తో ఉన్న షెహనాయి రావాలనిపించి అదే చెప్పే నాయనకి.

వినీ విననట్టు చేసుకుంటూ పోతున్నాయన నేనడిగిన చోట ఇచ్చిన మ్యూజిక్ నాలో ఆ ఫీలింగ్‌ని తీసుకురావటం లేదు. రాత్రి ఎడిటింగ్ రూమ్‌కెళ్లి ఆ *ప్రేమించు పెళ్లాడు* సినిమా చివర్లో వున్న ఆ షెహనాయ్ ట్రాన్స్ఫర్ చేసి నేను చెప్పిన చోట పేర్లల్ చెయ్యమని అనిల్‌తో చెప్పి బయటికొస్తుంటే ఎదురైన ఆ మనిషి నమస్కారం పెట్టేడు.

ఇళయరాజాగారు ఎప్పుడూ చేసినట్టే చివర్లో మ్యూజిక్ చేస్తున్నారాా టైటిల్ బ్యాక్‌గ్రౌండ్‌కి. ఇంతకు ముందు ట్రాక్స్‌కి పాడిన నాగూర్ ఆ టైటిల్స్ అప్పుడొచ్చి పాడాడు. (ఇళయరాజాగారి మ్యూజిక్‌లో అతను పాడిన మొట్టమొదటిది ఇదే అని నాకు గుర్తు.) అలా ఆ సినిమా రీరికార్డింగ్ పనయ్యేక థియేటర్ బయటి కొస్తుంటే ఆ మనిషొచ్చి నిలబడ్డాడు.

ఫైనల్ మిక్సింగ్ కూడా అయిపోయేక వచ్చిన ఆ ఫస్ట్ కాపీ ప్రొజక్షన్ ఆండాళ్ థియేటర్లో వేస్తుంటే చూసి బయటికొచ్చిన నేను ఒంటరిగా నడుస్తా ఆలోచిస్తుంటే ఇప్పుడు చూసిన ఈ లేడీస్ టైలర్ సినిమాకంటే మ్యూజిక్ లేకుండా చూసిన లేడీస్ టైలరే బాగున్నట్టుందే అనిపించింది. తర్వాత అది నా భ్రమేమో... మ్యూజిక్ లేకుండా ఈ సినిమా చాలాసార్లు చూడ్డం వల్ల అలా అనిపిస్తుందేమో అనిపించింది.

ఇంకెవరితోనూ గాకుండా ఎప్పుడైనా ఈ ఫీలింగ్‌ని ఇళయరాజాగారికే చెప్పాలని కూడా అనిపించింది.

ఆ మనిషి నాకెదురుగా వచ్చి నిలబడ్డాడు.

*

ప్రొజక్షన్స్ పడ్తున్నాయి.

చూస్తున్న బయ్యర్లకి ఏదో బానే వుంది అనిపిస్తున్నా, కాస్టింగెవరూ లేకపోవడంవల్ల సినిమా ఆడదేమో అనుకుంటా వెళ్లిపోతున్నారు.

ఒక పాపులర్ నిర్మాత ఆఫీసుకి ఈ లేడీస్ టైలర్ నిర్మాతలు వెళ్లినప్పుడు, "మీరు కూడా వంశీ బాధితులా?" అన్నారంటాయన.

పాపం నన్ను నమ్మి చాలా రిస్క్ చేసేరా యంగ్ ప్రొడ్యూసర్స్.

ఆయనన్నది నిజమేనేమో!

చూసిన ఈ నిర్మాతల్లో డైనమిక్ పర్సనైన రవికిషోర్‌గారు, 'ఏదైతే అదవ్వుద్ది మనమే సొంతంగా రిలీజ్ చేసేద్దాం,' అన్న నిర్ణయానికొచ్చేసి తక్కిన ఇద్దరు పార్ట్‌నర్స్‌నీ ఒప్పించేరు.

*



26 నవంబర్ 1986. ఇన్నాళ్లూ ఆగిన లేడీస్ టైలర్ రిలీజ్ అయింది.

మహాబలిపురం వెళ్లే రోడ్డులో వి.జి.పి. అవతలున్న శ్యామలా గార్డెన్స్‌లో లాయర్ సుహాసిని షూటింగ్...

సాయంత్రం ఇక షూటింగయిపోబోతున్న టైములో మారుతీ వ్యానేసుకుని అక్కడున్న నా దగ్గర కొచ్చేసిన రవికిషోర్‌గారు, "మన లేడీస్ టైలర్ హిట్టండీ," అన్నారు.

పెద్దగా కంగారుపడని నేను, షూటింగయ్యాక ఆయన వ్యాన్‌లో కూర్చుని, "సోమవారందాకా చూస్తే అసలు టాక్ బయటికొస్తుందేమో కదాండీ?" అన్నాను.

"ఇంకేం చూడక్కర్లేదు. సినిమా హిట్టు," అంటా గేరుమార్చిన కిషోర్‌గారు స్పీడు పెంచేసేరు.

*

ఆవేళ సాయంత్రం ఆ మనిషొచ్చి నిలబడ్డాడు.

"చాలాకాలం నించి వచ్చి సైలెంట్‌గా నిలబడెళ్లి పోతున్నారు. అసలేంటీ సంగతి?" అన్నాను.

"మా తాలూకు అమ్మాయి బాగుంటది. హీరోయిన్ ఛాన్స్ దొరుకుద్దేమో అని చూస్తున్నాం. ఇల్లు డైరెక్టర్స్ కాలనీలో... కారు బయట రెడీగా వుంది. ఒకసారి మీరొచ్చి చూస్తే..." అంటా ఆగేడు.

ఏ మూడ్‌లో వున్నానో, "పదండైతే," అంటా అతను బయటపెట్టినా కారెక్కానోలేదో బయల్దేరిందది.

ఇంకాస్సేపట్లో చీకటి పడబోతుంది. ఇందాక ఆళ్వార్‌పేటలో బయల్దేరిన కారు ఆ రాజారామ్ డైరెక్టర్స్ కాలనీలో వున్న ఆ ఇంటి ముందాగింది.

దిగిన అతన్తోపాటు లోపలికెళ్తే హాల్లో నిలబడు న్నారు ఇద్దరాడోళ్లు.

ఎడంపక్కనున్న ఆ గది తలుపు తెరుస్తా, "తను లోపలుంది వెళ్లండి," అన్నాడు మర్యాదగా.

తలుపు తోసుకుని వెళ్లేటప్పటికి ఏసీ గాలి. పూర్తిగా వెలుగులేని చీకటి.

అందంగా బాగానే వున్న అమ్మాయి, కన్నంపడ్డ గ్లాస్కో తెర కదుల్తున్నట్టు నవ్వుతుంది. నేనూ నవ్వేను.

కదిలి నా దగ్గరకి రాకుండా అక్కడే నిలబడున్న ఆ అమ్మాయి తన ఒంటిమీదున్న ఒకో గుడ్డా విప్పి నేలమీద పారేసి అప్పుడు రావడం మొదలెట్టింది నా దగ్గరకి.

ఐపోలేదింకా...

# డిటిఎల్‌సి @ 25



1998 సంవత్సరం ఒక ఆదివారం మిషిగన్ రాష్ట్రంలోని ఏన్ ఆర్బర్ పట్టణంలో కొందరు సాహితీ మిత్రులు కలిసి ప్రతి నెలా ఒక పుస్తకం చదివి, చర్చించుకొంటూ తమ భాషామూలాలను, సాహితీమూలాలను పదిలపర్చుకునే ఉద్దేశ్యంతో ఏర్పడిన సంస్థ **డిట్రాయిట్ తెలుగు లిటరరీ క్లబ్.** ఈ పేరు పెట్టింది ప్రముఖ సాహితీ వేత్త, విమర్శకులు, భాషా శాస్త్రవేత్త చేకూరి రామారావు. అప్పటి నుంచి పాతి కేళ్లుగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ, పుస్తకాలను ప్రచురిస్తూ తెలుగు సాహిత్యానికి అమెరికాలో చిరునామాగా నిలబడిన సంస్థ **డిట్రాయిట్ తెలుగు సాహితీసమితి.** సంస్థ ఏర్పడి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా 2023 సెప్టెంబర్ 30, అక్టోబర్ 1 తేదీలలో పాతికేళ్ల వేడుక జరుపుకుంది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా తానా అధ్యక్షులు **నిరంజన్ శృంగవరపు** పాల్గొని జ్ఞాపక సంచిక 'వేడుక'ను ఆవిష్కరించారు. ఆ జ్ఞాపికలోని కొన్ని వ్యాసాలు మీకోసం...






డిటిఎల్‌సి @ 25

❖ రామారావు కన్నెగంటి

# డిజిటల్ యుగంలో తెలుగు

నా పేరు కన్నెగంటి రామారావు. నేను పదవ తరగతి వరకూ తెలుగులోనే అన్ని సబ్జెక్టులూ చదువుకున్నాను (సంస్కృతం కూడా, ఇంగ్లీషు తప్ప). ఆ తరంలోని చాలామందిలాగానే, తెలుగు సాహిత్యం మూలానే చదువు అబ్బిందని నమ్ముతాను. సాహిత్యమే కాకుండా, సైన్స్ లాంటి విషయాలు కూడాను అనువాదాల ద్వారా చదువుకుని అభిలాష పెంచుకున్నాను.

నేను ఐఐటీలో కంప్యూటర్ సైన్స్ చదువుతున్నప్పుడు, మా డిపార్టుమెంటుకి మొట్టమొదటిగా ఒక డ్రాఫ్టులు గీసే పెన్ను తెచ్చారు. సాధారణంగా అది డ్రాయింగులు గీయటానికి వాడతారు. దాని ద్వారా అక్షరాలు కూడా 'గీయించ' వచ్చని కనిపెట్టి, తెలుగు రాయించడానికి ప్రయత్నం చేసాను. అయితే, ఆ ప్రయత్నం పెద్దగా సఫలం కాలేదు, నా థీసిస్ వరకు సరిపోయిందిగానీ!

అప్పటితో మొదలయిన తెలుగు డిజిటల్ అక్షరాలతో స్నేహం ఇప్పటికీ కొనసాగుతుంది. ఈ మధ్యలో తెలుగుని ఇంగ్లీష్‌లో ఎలాగ రాయడం, తెలుగు అక్షరాలు కంప్యూటర్‌తో చదివించగలగటం, తెలుగు కంప్యూటర్లతో సృష్టించడం- టూకీగా చెప్పాలంటే డిజిటల్ యుగంలోకి తెలుగుని ఎలాగ తీసుకురావాలి అనే విషయం మీద పని చేయడమో, లేదా పనిచేస్తున్న వాళ్ల నుంచి నేర్చుకోవడమో చేస్తూ ఉన్నాను.

ఈ వ్యాసంలో తెలుగు డిజిటల్ ప్రయాణంలో నా స్వీయ అనుభవాలు, నేను విన్నవీ, కన్నవీ, అనుకున్నవి తెలియజేస్తాను. ముందు 80లలో



తెలుగులో రాయడం, 90లలో ఇంటర్నెట్ మీద పెట్టటం, తర్వాత తెలుగు బ్లాగుల యుగం, ఇప్పుడు చాట్ జిపిటీ యుగం వరకూ, ఆ క్రమంలో రాస్తాను. మీరు నేను తెలుగులో విరివిగా ఇంగ్లీషు పదాలు వాడటం గమనించి ఉంటారు- దాని గురించి కూడా రాస్తాను. ఈ వ్యాసం చదవడానికి నిపుణుల కోసం రాయలేదు. తెలుగు డిజిటల్ యుగంలో ఎలా అభివృద్ధి చెందాలి అనే విషయం మీద అభిరుచి ఉన్నవారు ఎవరైనా చదవవచ్చు.

## కంప్యూటర్‌లో తెలుగు లిపి: తొలి రోజుల్లో చర్చలు

అమెరికాలో రైస్ యూనివర్సిటీలో Ph.D. చెయ్యడానికి వచ్చిన రెండేళ్లకి నా మిత్రుడు, బంధువు అయిన కిషోర్ అదే యూనివర్సిటీకి వచ్చాడు. అప్పటి వరకూ ఒంటరిగా తెలుగు చదువుకుంటుండే నాకు



ఒక తోడు దొరికింది. అత్యుత్సాహపరుడైన కిషోర్ బద్ధకంగా ఉండే నన్ను ఉత్తేజపరిచాడు.

అప్పుడు పాపినేని శివశంకర్‌తో కలిసి రాసిన తెలుగు లిపిని ఎలాగ సంస్కరించాలి అన్న పేపర్ చూపాడు. అందులో రెండు ప్రధానాంశాలు- ఒకటేమో భాషాశాస్త్రపరంగా, మరొకటేమో కంప్యూటర్ శాస్త్ర పరంగా. అందులో కంప్యూటర్‌ల ద్వారా ప్రింట్ చెయ్యాలంటే ఎలాగ అనే అంశం నన్ను బాగా ఆకర్షించింది. నాకు సైద్ధాంతికంగా ఆ పేపర్‌తో అనేక బేధాలు ఉన్నాయి. నా అభిప్రాయం లిపిని మార్చకుండానే మనం కంప్యూటర్‌ల సహాయంతో ప్రింట్ చెయ్యవచ్చు అనేది.

నాకు ఆ ప్రయత్నం మొదలుపెట్టటానికి అవకాశం, అవసరం రెండూ కలిగాయి. అప్పుడే కిషోర్ మధురవాణి అనే మాసపత్రిక ఎడిటర్ అయ్యాడు. చేతితో రాసి ఒక సంచిక చేసిన తర్వాత, మనం కంప్యూటర్‌ల ద్వారా ప్రింట్ చేయిద్దామనే ఆలోచనకి వచ్చాము. ఆరోజుల్లో జార్జ్ హార్ట్ అనే బర్కిలీ ప్రొఫెసర్ తెలుగు అక్షరాలు ఆపిల్ కంప్యూటర్ మీద కనబడేటట్లు తయారుచేసాడు. ఇంగ్లీషు కీబోర్డు మీద తెలుగు అక్షరాలూ, గుణింతాలు, వత్తులతో సహా గుర్తించుకొని మరీ టైపు చేసేసరికి తలనొప్పి వచ్చేది. అయినా ఒక సంచిక అలాగే నడిపాం.

నాకు ఈ అనుభవం వల్ల రెండు అవసరాలు కనబడ్డాయి:

నేర్చుకోకుండా తెలుగు కీ బోర్డు వాడటం కష్టం: అప్పటికే ఉన్న తెలుగు టైపు రైటర్స్‌లో చాలా వేగంగా చాలామంది టైప్ చెయ్యగలిగిన, వారందరూ ప్రొఫెషనల్స్. కంప్యూటర్ అప్పటికే అందరి ఇళ్లకీ వస్తున్నది. అందరూ తెలుగులో టైప్ చేయాలంటే, నేర్చుకొనే అవసరం ఉండకూడదు.

ఫాంట్స్‌లో సంస్కరణ అవసరం: ఇది కొంచెం వివరంగా రాయాలి. సమస్య ఏమిటంటే, ఒక ఫాంట్ (తెలుగులో ఖతి అని కొద్దిమంది అంటారు) లో రాస్తే, మరొక ఫాంట్‌లోకి మార్చగలిగి ఉండాలి. లేకపోతే, ఇంగ్లీషులో లాగ కంప్యూటర్ మీద వ్యాసాలు రాయలేము.

ఈ రెంటికీ ఒకే సమాధానం- తెలుగుని ఇంగ్లీష్ అక్షరాలతో (రోమన్ స్క్రిప్ట్) రాయాలి. ఎందుకు?

ఇంగ్లీష్ కీ బోర్డులు అన్ని కంప్యూటర్‌ల మీద స్టాండర్డ్‌గా ఉంటాయి. అందరూ ఆ కీ బోర్డు వాడటం నేర్చుకొని ఉంటారు. దానితో తెలుగు టైపు సహజ పద్దతిలో చెయ్యగలిగితే, నేర్చుకోవడం అన్న సమస్య పోతుంది.

ఇంగ్లీష్‌లో గనక తెలుగుని క్రోడీకరిస్తే, ప్రోగ్రాం వాడి మనం ఎటువంటి ఫాంట్‌లోకి అయినా మార్చుకోవచ్చు. అంటే, తెలుగు పుస్తకాలు ఇంగ్లీష్ అక్షరాలతో కంప్యూటర్ మీద ఉంటాయి. చదువుతున్నపుడూ, ప్రింట్ చేస్తున్నపుడూ ప్రోగ్రాం ఆ అక్షరాలు ఇంగ్లీష్‌లో చూపిస్తుంది.

ఆ విధంగా RTS అనే విధానం (అంటే ఇంగ్లీష్‌తో తెలుగు రాసే పద్ధతి) పుట్టింది.

### తెలుగు శబ్దాలు-ఇంగ్లీష్ అక్షరాలు

చిన్నప్పటి నుంచీ తెలుగుని ఇంగ్లీషులో రాస్తూనే ఉన్నాం. అందులో కొత్త విషయం ఏముంది? ఏమున్నదో చెబుతాను. ముందు రాయడం మీద చారిత్రిక నేపథ్యం చూద్దాం.

గణితశాస్త్రంలో ఒక పెద్ద మలుపు ఏమిటంటే, నెంబర్ సిస్టం. ఇది రాకముందు ఒక గీత గీస్తే ఒకటి. రెండు గీస్తే రెండు. ఒక్కసారి రెండు అన్న సంఖ్య (ఎలాగ రాసినాసరే) రావడం గణితంలో పెద్ద మలుపు. అంటే మనం రూపం నుంచి అరూపంలోకి వెళ్లడమన్న



మాట. రెండు అన్న గుర్తుకి అర్థం ఆ గుర్తులో లేదు. అది అందరూ ఆ అర్థాన్ని ఆపాదించడంలో ఉంది.

అలాగే, అక్షర పరిణామక్రమంలో, అక్షరాలకు ఒక శబ్దం, శబ్దాలని కలిపి ఒక పదం, పదానికి అర్థం ఉండటం భాషలో పెద్ద మార్పు. ఆరూప్యం కావడం వాళ్ల, అక్షరాలు ఎలాగ రాసినా ఫరవాలేదు. అందరూ ఒప్పుకుంటే చాలు, ఆ అక్షరాలకు అర్థం కూరుతుంది. నిజానికి, శబ్దం నుంచి భాషని అక్షరాలు వేరు చేశాయి. అలాగ, కాలాన్ని, దూరాన్ని జయించాయి. అయితే, సాధారణ ఉపయోగంలో రాత నుంచి శబ్దానికి అనువదించడం ప్రధాన కార్యం.

మరి రాసిన అక్షరాలు ఎలాగ చదువుతాం? మనకి ఒక అపోహ ఉన్నది- తెలుగులో మనం ఎలా పలుకుతామో అలా రాస్తామని. చిన్నప్పుడు ఇంగ్లీష్ చదువుకునే రోజుల్లో ఎగతాళి చేసేవాళ్లం- put పుట్, but బట్ అనీ. నిజమే, ఇంగ్లీష్‌లో ఉచ్చారణకీ రాతకీ పొంతన లేదు. కానీ, తెలుగులో కూడా కొన్ని కష్టాలు ఉన్నాయి. అచ్చులు తీసుకుంటే, తాటాకు, తాటేకు, తాటియాకు, తాట్యాకు అని రాసిన వారందరికీ ఈ బాధ తెలుసు. హల్లుల్లో, అమెరికాలో పిల్లలికి జూకి వెళదాం అన్న ప్రతి తల్లితండ్రులకీ తెలుసు. ఇంకా వైన్ అనేది రెండు విధాలుగా ఎలా పలుకుతారో అమెరికాలోనే నేర్చుకున్నాం. తెలుగు లిపి హద్దులు ఏమిటో విదేశీ భాషలు తెలుగులో రాయడానికి ప్రయత్నిస్తే తెలుస్తుంది.

## శబ్దాలు అపరిమితం - అక్షరాలు మితం

అదృష్టవశాత్తూ, మనం అన్ని శబ్దాలూ తెలుగులో వాడం. మనం వాడే శబ్దాలకి సాధారణంగా తెలుగు అక్షరాలు సరిపోతాయి- తాటాకులో రెండో అచ్చు లాంటివి మినహాయిస్తే. అన్యపదాలు వచ్చి చేరుతున్నప్పుడు అక్షరాల పరిమితులు కనబడతాయి. ఉర్దూ నుంచి ఒకప్పుడు, ఇంగ్లీష్ నుంచి ఇప్పుడు ఎన్నో పదాలు, శబ్దాలు తెలుగులోకి వస్తున్నాయి. అవి తెలుగులో రాయడం కష్టం.

మరి తెలుగులో శబ్దాలు ఇంగ్లీష్ లిపిలో రాయడం ఇంకా కష్టంగా ఉంటుంది. ముఖ్యంగా ఇవి:

**దీర్ఘాక్షరాలు:** ఇంగ్లీషులో దీర్ఘం, హ్రస్వం రెండూ ఒకే విధంగా రాస్తాం. సందర్భాన్ని బట్టి ఉచ్చారణ ఉంటుంది. తెలుగులో సందర్భం బహుళంగా ఉంటుంది. నిర్ద్వందంగా ఒక్క పదం అని చెప్పలేం. (రామ, రామ లాగ).

**రిట్రో ఫ్లెక్స్, డెంటల్:** ఉదాహరణకి మన తెలుగు డ కి, ఇంగ్లీష్ d కి మధ్యన తేడా ఉంది. డ, ద రెంటినీ మనం సాధారణంగా d తో సూచిస్తాం. కడలి, కదలి రెండూ 'kadali' వాడి రాయడం కద్దు. అప్పుడు, ఎలాగ వీటిని విడి చేయగలం?

ఇంకా మరో సమస్య, లేదా అవకాశం ఏమిటంటే, కొన్ని ఇంగ్లీష్ అక్షరాలు తెలుగులో లేవు. ఉదాహరణకి సి, కె ఈ రెండు అక్షరాలు అనవసరం మనకి. కే వాడితే చాలు. 'చ' కావాలంటే 'సి-హెచ్' వాడతాం. అప్పుడు 'సి' దేనికి అవసరం? Q? v , w మధ్య మనకి ఒకటి చాలు. ఈ మిగిలిన అక్షరాలు తెలుగు రాయడానికి అనవసరం. అవి దేనికి వాడగలం?

## R.T.S - తెలుగు లిప్యంతరీకరణం

మేమిద్దరమూ రైస్ యూనివర్సిటీలో ఉన్నపుడు సృష్టించినందుకు రైస్ (ఆర్) ట్రాన్స్‌లిటరేషన్ (టి) సిస్టం (ఎస్) అని పేరు పెట్టాం. దీన్ని చేసేటప్పుడు ఈ విషయాలు దృష్టిలో పెట్టుకున్నాం.

సహజంగా ఉండే విధానాలన్నీ సపోర్ట్ చెయ్యాలి: ఉదాహరణకి, 'ఆ' రాయాలంటే 'aa' అని



అనుకున్నామనుకోండి. అది సహజంగా ఉంటుంది. ఇలాగే, ఈ, ఊ మరి, ఈ 'వవ'లాగ, లేదా 'ఊఊ'లాగ రాయవచ్చు.

సాధ్యమైనంత వరకూ షిఫ్ట్ నొక్కకుండా టైపు చెయ్యగలిగితే వేగం పెరుగుతుంది. అందుకని, షిఫ్ట్ అవసరం లేకుండా ప్రత్యామ్నాయ పథకం చూపించాలి.

అనేక శబ్దాలు మనం సహజంగా గుర్తుపట్ట గలం. ఉదాహరణకి సున్నా- 'అ', 'ఎ' సహజంగా వాడితే దాన్ని సున్నా కింద గుర్తించవచ్చు. అక్షరాంతం లో 'మ్' వస్తే, దాన్ని సున్నాగా గుర్తించవచ్చు.

అన్య దేశ్యాలు, అంతరించిపోయిన అక్షరాలు కూడా ఈ పద్ధతిలో రాయగలగాలి. అంటే 'లిమ్కా' లాంటి తెలుగులో లేని శబ్దాలు వాడిన పదాలు కూడా రాయగలగాలి.

ఇంగ్లీషులో ఏ అక్షరం ఎంత ఎక్కువగా వస్తుందో స్టాటిస్టిక్స్ చక్కగా దొరుకుతాయి తెలుగులో అటు వంటి వివరాలు దొరకలేదు. అందుకని కొన్ని పేజీలు టైపు చేసి, ఆ శాంపిల్ వాడి, మేమే తొందరగా టైపు చెయ్యడానికి వీలు కుదిరేలా నిర్ణయాలు తీసు కున్నాం. ఉదాహరణకి త ఎక్కువగానా? లేక ఠ ఎక్కువగానా?

ఈ పద్ధతితోపాటు మేం ఒక కొన్ని ప్రోగ్రాములు రాశాం. RTSలో రాసి ఉన్న విషయం తీసుకొని, ప్రింట్ చెయడానికి అనువుగా మార్చాం. అంటే, మొదటి సారిగా, కంప్యూటర్ నుంచి కాగితం మీదికి తెలుగులో ప్రింట్ చెయ్యగలిగేలా చేసాం. దీనికోసం మేమే ఒక ఖతి కూడా సృష్టించాం కానీ, చివరికి ముక్కవిల్లిగారిదీ, తర్వాత దేశికాచారిగారిదీ వాడాము.

ఈ ప్రోగామ్ మూడవ వెర్షన్ వచ్చేసరికి, ఇంటర్నెట్ వాడకం పెరిగింది. డైరెక్టుగా కంప్యూటర్ మీద టైపు చేసుకొని చూసుకోవడానికి ఒకే ఒక పెద్ద అడ్డంకి- ఏమిటంటే, ఫాంట్‌లతో సంబంధం లేకుండా, తెలుగు అక్షరాలు కంప్యూటర్‌లో పొందు పరచగలమా? అపుడు, ఇంగ్లీషులాగ ఒక ప్రామాణికం ఏర్పడుతుంది. బ్రౌజర్ లలో చదవగలం కూడానూ. అది యూనికోడ్ అనే ఒక ప్రాపంచిక ప్రమాణం ద్వారా వచ్చింది.

## యూనికోడ్ - అంతర్జాలంలో తెలుగు

ఇంతవరకూ తెలుగుని ఇంగ్లీష్ అక్షరాలలో టైపు చెయ్యడం గురించి మాట్లాడుకున్నాం. మరి, కంప్యూటర్‌లో అది ఇంగ్లీష్‌లాగానే ఉంటుంది. ప్రింట్ చేసేటప్పుడు మాత్రమే దాన్ని తెలుగు ఖతిలోకి మార్చి ప్రింట్ చేస్తున్నాం. అంటే, ఆ మార్పు ఖతి మీద ఆధార పడి ఉంది.

మరి, కంప్యూటర్‌లో ఇంగ్లీష్‌లాగ కాకుండా, తెలుగులాగా ఉంచడానికి వీలవుతుందా? మొదటి నుంచీ కంప్యూటర్‌లో ఇంగ్లీష్ వాడటం వల్ల, ఇంగ్లీష్ ఎలాగ సూచించాలో ఒక ప్రమాణం ఉన్నది. మిగిలిన భాషాక్షరా లకి ఒక ప్రమాణం లేదు. ఇంటర్నెట్ వచ్చేవరకు, వేరే భాషలో చదవడం అని లేదు.

యూనికోడ్ ఈ సమస్యని తీర్చింది. తెలుగు అక్షరాలన్నీ ఒక వెయ్యి యూనికోడ్ చిహ్నాలతో క్రోడీకరించారు. అంటే, తెలుగులో ఏమి రాసినా, దాన్ని యూనీకోడ్‌లో కంప్యూటర్ మీద దాచి ఉంచవచ్చు. ఎవరైనా దాన్ని చదవవచ్చు. తమకిష్టమైన ఫాంట్లలోకి మార్చుకోవచ్చు. పుస్తకాలు ప్రింట్ చేసుకోవచ్చు. ఇది తెలుగులో గొప్ప విప్లవం తెచ్చిన మాట నిజం. దీనికి అనేక సంస్థలూ, వ్యక్తులూ (మన సురేశ్ కొలిచాలతో సహా) సహాయపడ్డారు.

ఇప్పటికీ RTSలో ఇంగ్లీష్ అక్షరాలతో తెలుగులో టైపు చేస్తే, యూనికోడ్ తెలుగులో మార్చే అనేక



ప్రోగ్రాములు ఉన్నాయి. లేఖినిలాంటివి తెలుగు పక్క పలక మీద చూపెడితే, అనేక కీబోర్డులు మనం టైపు చేస్తుంటే చూపెడుతుంటాయి. గూగుల్ కీబోర్డ్ లాంటివి తప్పులు దిద్దటమే కాకుండా, పదాన్ని ఊహించి పూరించి చూపిస్తాయి. ఇంకా ఇప్పుడు, మనం మాట్లాడితే, యూనికోడ్ తెలుగులోకి సరాసరిగా తర్జుమా చేసుకొనే సదుపాయం ఉన్నది.

ఈ విధంగా సాంకేతికంగా తెలుగు అంతర్జాతీయ స్థాయిలో ఉన్నదా? ఇది చర్చించదగ్గ విషయమే.

## తెలుగు రాతలో కష్టాలు

మన తెలుగువాళ్లకి మాత్రమే తెలిసిన బ్రహ్మ రహస్యం ఒకటి ఉన్నది. మన అక్షరాలు వెన్నెల్లో ఆడపిల్లలు. మన అక్షరాలు అక్షయ మధుజాలకాలు. మన అక్షరాలు బడుగులు, సీగాన పెసూనాంబలూ. మన అక్షరాలు పదిహేడో ఎక్కంతో గురిపెట్టిన బాణాలు. అయితే, తెలుగువాళ్లుగా పుట్టినవారు ఈ విషయం అసలు ఒప్పుకోరు.

ఉదాహరణకి, కంప్యూటర్ మీద టైపు సెట్ చెయ్యడంతో శ్రమ తగ్గింది కానీ, తెల్ల కాగితాల ఖర్చేమీ తగ్గలేదు. సంయుక్తాక్షరాల మూలాన లైను లైనుకీ మధ్య దూరం ఎక్కువ ఉంచాల్సి వస్తుంది. అసలు సంయుక్తాక్షరమే తీసుకోండి. మొదటి హల్లు అన్ని అక్షరాలతో సమానంగా ఉంటుంది. మిగిలిన హల్లులు చిన్నవిగా, కింద, కొంచెం పక్కగా ఉంటాయి. అసలు పూర్తిగా పక్కకు ఉంటే లైను లైనుకీ మధ్య దూరం క్లిష్టమైన సంయుక్తాక్షరాలు ఉన్నపుడు సహజంగా కనబడుతుంది. మిగిలినచోట తొర్రలుగా ఖాళీగా ఉంటుంది.

ఇటువంటి మార్పు చాలా సులభం. అసలు ప్రింటింగ్ వచ్చిన తర్వాత అక్షరాల్లో మార్పులు వచ్చాయి. కంప్యూటర్ వచ్చిన తర్వాత, ఏమీ మార్పు రాలేదు. ఇది ఇంకా హేతుబద్ధంగా ఆలోచిస్తే, హల్లులు మాత్రమే పక్కకి దించడం ఎందుకు? అచ్చులు కూడా చెయ్యవచ్చుగా? అప్పుడు రోమన్ (ఇంగ్లీష్) లిపికి దగ్గరగా అవుతుంది!

ఒక వందేళ్ల ముందు ఇలాంటి ఒక ఉద్యమం తీసుకువచ్చి సాంకేతికపరంగా సంస్కరించడం తేలిక అయ్యేది. అంతకుముందు రాసినట్లు, అక్షరాలు సామాజిక నిర్మాణాలు. అందులో నిగూఢమైన నిజాలేమీలేవు. మార్చడం మూలాన కాంక్రీట్ పోయెట్రీ లాంటిది తప్ప మరే సాహితీప్రక్రియా ప్రభావితం కాదు.

## రానున్న సవాళ్లు, అవకాశాలు

ఇప్పుడు భాషాపరంగా చూస్తే, ఒక గొప్ప విప్లవం వస్తున్నది. భాషే విజ్ఞానం అవుతున్నది. ప్రస్తుతం చాట్ జీపీటీ లాంటివి నేర్పుతున్నదేమిటంటే, మాటే సృజనాత్మక క్రియ అని. ఆ మాట, ఇంగ్లీషు మాట కావచ్చు, డిఎన్ఏలోని అక్షరాలు కావచ్చు, లేదా తెలుగు పదం కావచ్చు.

తెలుగులో టైపు చెయ్యడం నుంచి మాట్లాడటం, అక్షర పూరణ వరకు వచ్చాము. మొదటి రోజుల్లో మేము తెలుగులో తప్పులు దిద్దేటప్పుడు, కొన్ని కొండగుర్తులు వాడేవాళ్లం. సున్నా గురించి ముందే చెప్పాను. ఉదాహరణకి 'ణ్న' కనబడితే దాన్ని 'ణ్ణ' లాగ సరిచేసే వాళ్లం. మాట్లాడుతుంటే కంప్యూటర్ ఇటువంటి తప్పులు అనేకం చేస్తుంది. ఎలాగ సరిదిద్దుకోవాలి?

ఒక పద్ధతేమో, ప్రిస్క్రిప్టివ్ పద్ధతి. అంటే, ఒక నియమావళిని అనుసరించి తప్పులు దిద్దుకుంటాం. అయితే, ఎన్ని నియమాలు రాయగలం? మారుతున్న రోజుల్లో, ఎలాగ ఈ నియమాలు మార్చాలి? అందునా, ప్రతి నియమానికి కొన్ని పరిమితులుం



టాయి. వాటిని ఎలాగ కంప్యూటర్‌కి చెప్పాలి? అందుకే, ప్రిస్క్రిప్టివ్ పద్ధతి రోజులు పోయాయి.

మరొక పద్ధతేమో డిస్క్రిప్టివ్ పద్ధతి. అంటే, ఉన్నది ఉన్నట్లు చెబుతాం. ఇంకా ఈ రోజుల్లో, ఈ పద్ధతిలో, కేవలం అనేక ఉదాహరణలు చూపిస్తే సరిపోతుంది. తెలుగులాంటి చరిత్ర, వైవిధ్యం ఉన్న భాష అయితే చాలా ఉదాహరణలు అవసరం అవుతాయి. కంప్యూటర్ ఎంత తెలుగు చదవగలిగితే, అంతర్గతంగా 'నియమాలు' నిర్మించుకొంటుంది. పద విభజన, విరామ చిహ్న నిర్ణయాలు, అచ్చు తప్పులు, పదపూరణ, వాక్యపూరణ, వ్యాసపూరణ, కవితాపూరణ లాంటివి ఇంగ్లీష్‌తో సమానంగా చేయగలుగుతుంది.

దానికి కావలసినవి రెండు: మొదటిది తెలుగులో రాసి ఉన్న అనేక పుస్తకాలు. విస్తృతమైన రంగాలలో ఉన్న పుస్తకాలు. వివిధ మాండలికాలలో ఉన్న పుస్తకాలు. వివిధ స్థాయిలలో ఉన్న పుస్తకాలు. మనసు ఫౌండేషన్ లాంటి వారు స్కాన్ చేస్తున్నా, ఇవి యూనీకోడ్‌లో అవసరమైన పుస్తకాలు. (మేము కంప్యూటర్‌లతో తెలుగు అక్షరాలు గుర్తించే ప్రయత్నం చేశాం కానీ కుదరలేదు.)

రెండవది విశ్వ విద్యాలయాలలో పరిశోధనలు. తెలుగులో PhD చేసేవారు కంప్యూటర్‌లకి అవసరమైన వేమైనా చేస్తే బాగుంటుంది. ఉదాహరణకి పదవిభజన ఎలా చెయ్యాలి? పరిమితమైన పదాలతో తెలుగులో వ్యక్తం చెయ్యవచ్చునా? ఎన్ని పదాలు సరిపోతాయి? ఇంకా కంప్యూటర్‌లలో తెలుగు మీద చిన్న చిన్న సమస్యల మీద పరిశోధనలు చేయాలి. OCR (అంటే కంప్యూటర్‌తో కాగితం మీద ఉన్న తెలుగు అక్షరాలు గుర్తించి యూనికోడ్‌లోకి మార్చగలగడం) మీద చెయ్యడం మొదటి మెట్టు. అప్పుడు AIలోకి తెలుగు రావడానికి సులభం అవుతుంది.

### భాష - కంప్యూటర్లు: చివరి మాట

మనం సంధి యుగంలో ఉన్నాం. నిజానికి ప్రతి క్షణం వర్తమానమైనట్లు, ప్రతి యుగం సంధి యుగమే! ఈ యుగంలో కొత్త విషయం ఏమిటంటే తెలుగు భాష క్షీణిస్తుంది ఒకపక్క అనుకుంటే, తెలుగులో ఇంతవరకూ ఏనాడు లేనంతమంది అసంఖ్యాకులు రాస్తున్నారు. ఫేస్‌బుక్, బ్లాగ్స్‌లలో అనేకమంది తెలుగులో పుంఖాను పుంఖాలుగా రాస్తున్నారు. తెలుగు పాటల గురించీ, సినిమాల గురించీ, పుస్తకాల గురించీ, రాజకీయాల గురించీ, ప్రాచీన, అర్వాచీన విషయాల గురించీ రాస్తున్నారు. పిల్లలు, పెద్దవాళ్ళు, కాలేజీలో చదువుకునేవారు, ఉద్యోగాలు చేస్తున్న వారు, రిటైర్ అయినవారు, ఇల్లు ఊడ్చేవాళ్ళు, వంట గదిలో వాళ్ళు, విదేశాలలో ఉన్న వాళ్ళు రాస్తున్నారు.

ఇలాగ తెలుగుభాష వేయి ముఖాలతో కనబడటానికి ఈ సాంకేతిక యుగమే కారణం. ఏనాడు లేనంతగా తెలుగు విజృంభిస్తుందంటే, ప్రజాస్వామ్యానికి ప్రతిరూపంగా ఉన్నదంటే ఈ కంప్యూటర్, సెల్ ఫోన్‌లే కారణం.

అటువంటప్పుడు మనం కొన్ని ప్రశ్నలు వేసుకోవాలి. మనకి తెలుగుభాష ఎందుకు?

భాషని సంస్కృతిని వేరుగా చూడటం కష్టం. అయితే, భాష సంస్కృతీ పరిరక్షణ కోసమా? లేక భాష కొత్త సంస్కృతి సృష్టిస్తుందా? సంస్కృతి నిర్దేశించే తెలుగుభాష చలనం ఉన్న భాష. సంస్కృతం ఒరవడిలో ఆ కథలు చెప్పటానికి ఆ భాష నుంచి పదాలు సొంతం చేసుకున్నది. న్యాయస్థానాల్లో, వీలునామాలు, దస్తావేజులులాగ ఉర్దూ తెచ్చుకుంది. ఇప్పుడు ఇంగ్లీష్ తెచ్చుకుంటుంది. తెచ్చుకోవాలి. కృతకంగా పదాలు సృష్టించినా, లేక ఉన్న పదాలు వాడినా, ఆ పదాల వెనక చరిత్ర ఉండదు. ఇంగ్లీష్ పదాలే, 'బస్సు'లాగ



మనం వాడుకోవడంలో తప్పులేదు. కృత్రిమ మేథస్సు లాంటి పదాలు అనవసరం. (మేథస్సు అంటే ఇంటలిజెన్స్ కాదు- కృత్రిమ అంటే ఆర్టిఫీషియల్ కానీ, కాలక్రమేణా అర్థం మారింది).

తెలుగు అంకెల గురించి ఒక్క మాట. ఏనాడూ ఆ అంకెలు వాడి ఎరగం. అవి ఈ రోజుల్లో యూనికోడ్ పుణ్యమా అని వాడకంలో కనబడుతున్నాయి. నా ఉద్దేశ్యంలో ఇవి వాడకపోవడం మంచిది. అజగళ స్తనాలలాగ వీటి మూలాన ఉపయోగం లేదు. అందరూ వాడే ఇండో-అరబిక్ అంకెలు వాడితే, సులభం. పిల్లలకి అనవసర మైన కష్టాలు కలగవు. ప్రపంచం చిన్న ఊరవుతున్నపుడు భావితరాల భుజాల మీద అనవసరపు అదనపు బరువులు పెట్టటం క్రూరత్వం. కేవలం పరిరక్షణ పేరుతో వాళ్ల నెత్తిన రుద్దుతున్నాం.

నాకు కొత్త పాళీ అన్న తాపీ ధర్మారావుగారి పుస్తకం గుర్తుకు వస్తున్నది. సంస్కృతిని పరిరక్షించాలి, నిజమే. భావితరాలకి అందించాలి నిజమే. కానీ, భాష ప్రజలది. ప్రజలకి ఈ రోజుల్లో బల్లిశాస్త్రం కాదు కావలసింది- బిహేవియరల్ ఎకనామిక్స్! అందుకు తగ్గ పదాలు తెలుగులో లేవే?

తెలుగుని సాహిత్యం నుంచి కాపాడాలి. భాష అనేక అభివ్యక్తులకి మార్గం కావాలి. తెలుగులో అనేక రంగాల మీద పుస్తకాలు రావాలి. ఎకనామిక్స్, పాలిటిక్స్, లెక్కలు, సైన్స్, జెనెటిక్స్, క్రిప్టలోగ్రఫీ, ఒరిగామి, టాక్సీడెర్మి- ఒకటేమిటీ, మానవ మానస వికాస రంగాలన్నిటిలోనూ తెలుగు వచ్చినపుడే అది ఈనాటి భాష అవుతుంది.

కానీ, మనకి అన్ని వనరులు లేవు. అన్ని సంప్రదాయాలు లేవు. ప్రతి పదాన్ని తెలుగు (అంటే సంస్కృతం లెండి) లోకి అనువదించి రాస్తే, అది మృతభాష, నృతభాష అవుతుంది కానీ, సజీవం కాదు. అందుమూలంగా సంస్కృతి పుట్టదు.

అందుకే మన శ్రమ వేరే దారికి మళ్లించాలి. తెలుగులో సంస్కృతికి వంతెన వేసే పదాలు తెలుగులో ఉండాలి. లేనపుడు ఏ భాషలో ఆ పదానికి చరిత్ర ఉన్నదో ఆ భాషలో నుంచి తెచ్చుకోవాలి. ఇంగ్లీష్ నుంచి పదాలు, భావాలు తీసుకోవలసి వస్తే, తప్పు లేదు. అంటే, కృత్రిమ మేథస్సులాంటి కృతకమైన పదాలకు ప్రాణం పోసే ప్రయత్నం తెలుగుభాష సజీవంగా ఉండటానికి అవరోధం.

భాష సజీవంగా ఉండాలంటే, 'నైక నదీనదాలు అదృశ్యంగా కలిసిన అంతస్సింధువు,' కావాలి. అప్పుడే తెలుగు డిజిటల్ యుగంలోకి అన్ని భాషలతో సమానంగా అడుగుపెట్టగలదు. అందరికీ, అన్ని పనులకీ, అన్ని ఆశలకీ ఆలంబనగా నిలుస్తుంది. భాష నిజమైన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్!



*కన్నెగంటి రామారావు పుట్టింది గుంటూరు జిల్లా సౌపాడులో. ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్ల లోనూ, అనంతరం ఐఐటిలో చదువుకుని అమెరికాలో సాఫ్ట్‌వేర్ రంగంలో స్థిరపడ్డారు. నడిచే ఎన్‌సైక్లోపీడియాగా ప్రసిద్ధుడు. సాహిత్య, సామాజిక విషయాలపై వివిధ సందర్భాల్లో వ్యాసాలు రాసారు. అంతర్జాలంలో తెలుగు ఫాంట్ రూపొందించిన తొలితరం నిపుణుల్లో ఒకరు. భార్య డాక్టర్ మాధవితో డిట్రాయిట్‌లో నివాసం.*



❖ పద్మవల్లి

# ప్రవాసంలో తెలుగు సాహిత్యంతో నా అనుభవాలు

అప్పిచువాడు, వైద్యుడు
నెప్పుడు నెడతెగక బారు నేఋను, ద్విజుడున్
జొప్పడిన యూర నుండుము
చొప్పడకున్నట్టి యూరు జొరకుము సుమతీ!

సుమతీకారుడు ఈ పద్యం చెప్పినప్పుడు నాలాంటి వాళ్ల గురించి తెలీలేదు. లేకపోతే 'పుస్తక మిచ్చు వాడు లేని' అని కూడా చేర్చి ఉండేవాడు.

చిన్నప్పటి నుండీ నాకు పుస్తకాలంటే పిచ్చి. పుస్తకమే కాదు చదువంటే, ఇంకా చెప్పాలంటే అక్షరం అంటేనే ప్రాణం. కనిపించిన ఏ కాగితాన్ని చదవకుండా వదిలింది లేదు. పచారీ సామాన్ల పొట్లాల నుండీ నూనె మరకల పకోడీ పొట్లం వరకూ, ఏదీ చదువుకి అనర్హం కాలేదు. పుస్తకాలు చదివే అలవాటు, ఆసక్తి నాకు మా అమ్మ నుండి వచ్చాయి. తన వల్లే నాకు పన్నెండేళ్ల వయసులోనే యండమూరి, మల్లాది, యద్దనపూడి సీరియల్స్‌తో పాటూ చిల్లర దేవుళ్లు, బలిపీఠం, శ్రీకాంత్ లాంటి సీరియస్ సాహిత్యం చదివే అవకాశం కలిగింది. ఇంటి చుట్టుపక్కల వాళ్లతో చేసిన స్నేహా లన్నీ కూడా పుస్తకాల అవసరం కోసమే.

వైజాగ్‌లో సెంట్రల్ లైబ్రరీ ఒకటుండేది. అక్కడ కొనడానికి దొరకని కొన్ని స్పెషల్ ఎడిషన్ సైన్స్ పుస్తకాలు దొరికేవి. వాటి వంకతో చందా కట్టినా ఎక్కువగా ఉపయోగించుకున్నది మాత్రం తెలుగు పుస్తకాల కోసమే. ఆంధ్రా యూనివర్సిటీ లైబ్రరీ వల్ల పుస్తకాల తృష్ణ కాస్త తీరింది. బారిస్టర్ పార్వతీశం, చివరకు మిగిలేది, గోర్కీ అమ్మ, గీతాంజలి, గోదాన్- అన్నీ అక్కడే చదువుకున్నాను. ఆ రోజుల్లో కొన్ని ఇంగ్లీష్ పుస్తకాలు చదివినా అవి కాలక్షేపం రచనలే. ఈ చదువొక తీరని దాహం. బకాసురుని ఆకలి.

చదువు అవగానే దేశం వదిలి వచ్చాను. పుస్తకాలు చదివేవాళ్లు దాదాపు లేని చోటకి, ఉన్నా యండమూరి, యద్దనపూడి తప్ప ఇంకా తెలుగు రచయితలు ఉన్నారని కూడా తెలీనివాళ్లున్న చోటకి చేరాను. క్రొత్త ప్రదేశం, క్రొత్త స్నేహాలు ఉన్నా పుస్తకాలు లేని లోటు, పుస్తకాల గురించి మాట్లాడుకోగలిగేవారు లేని లోటు మాత్రం బాగా తెలిసేది. వచ్చేటప్పుడు తెచ్చుకున్న రెండు మూడు పుస్తకాలే నాకు గతి. అవి ఇంకా ఫోన్ మోడెమ్‌తో ఇంటర్నెట్ వాడుకునే రోజులు. అప్పుడప్పుడే వారపత్రికలు ఆన్‌లైన్‌లో వస్తున్నాయి. ఆంధ్రప్రభలో గొల్లపూడి మారుతీరావు సీరియల్ 'సాయంకాలమయింది' కోసం ప్రతీ వారం ఎదురు చూసేదాన్ని. హాస్యం, నీహార్ ఆన్‌లైన్ అనే పత్రికలు కూడా వచ్చేవి. కాస్త దప్పిక తీరినట్టు అయింది. తర్వాత కొన్నాళ్లకు ఆంధ్రపత్రికలో నిడదవోలు మాలతిగారు రాసిన చాతక పక్షులు సీరియల్‌గా వచ్చేది. అది ప్రవాస జీవితంలోని పలు కోణాలని తెలియచేసింది నాకు. తెలుసా, రచ్చబండలాంటి యూజర్ గ్రూపుల గురించీ అపుడే తెలిసింది. కొంతకాలం పాటు వాటిలో చర్చలు ఆసక్తిగా చదివేదాన్ని. బుచ్చిబాబు చివరకు మిగిలేది నవల మీద అనుకుంటాను చాలా వారాలు చర్చ నడిచిన గుర్తు. నేనెప్పుడూ ఆ చర్చల్లో భాగం కాలేదు. అక్కడే జంపాల చౌదరి, రామారావు కన్నెగంటి ఇంకా కొంతమంది పేర్లు పరిచయమయ్యాయి. దాదాపు అవే రోజుల్లో శ్రీరమణ మిథునం కథని బాపూ చేతిరాతలో జంపాల చౌదరిగారు ఆన్‌లైన్‌లో పంచితే, దాన్ని ప్రింట్ చేసి చాలామంది చేత వెంటబడి చదివించిన గుర్తు. కొన్నాళ్లకి ఈ పత్రికలలో చాలావరకు ఆగిపోయాయి.

ఇండియా వెళ్లడం కూడా ఏ మూడేళ్లకోసారో జరిగేది. అప్పుడే సర్దుబాట్లు చేసుకుని ఓ నాలుగు పుస్తకాలు తెచ్చుకోడం కుదిరేది. అవి అయిపోతే మళ్లీ కరువే. నేను ఉన్న ప్రాంతాల్లో తెలుగు సంఘాలు ఉన్నా, వాటి వ్యాపకాలన్నీ సాహిత్యానికి బహు దూరమైనవి. అటువంటి చోట్ల బుక్ క్లబ్, రీడింగ్ క్లబ్బు అనేవి ఒక కల. అప్పుడు నెమ్మదిగా ప్రపంచ సాహిత్యం



వైపు నా ప్రయాణం మొదలైంది. ఎన్నో కదిలించి ఆలోచింపచేసే పుస్తకాలు నాకు పరిచయమయ్యాయి. అవసరంగా మొదలైన ప్రయాణం ఇష్టంగా, ప్రవృత్తిగా మారిపోయింది. ఆ శైలీ, వస్తు వైవిధ్యమూ నన్ను కట్టిపడేశాయి. తెలుగు పుస్తకాలు దొరకడం లేదన్న దిగులు తాత్కాలికంగా మరుగున పడింది.

2008-2010 ప్రాంతాల్లో బ్లాగులూ, గూగుల్ బజ్ ఒకే అభిరుచులున్నవారికి వేదికగా బాగా ఉపయోగపడ్డాయి. అక్కడ కలిసి, దశాబ్దానికి పైగా కొనసాగుతున్న కొన్ని స్నేహాలు, పుస్తకాలూ పాటల మీద అభిమానం పునాదిగా ఏర్పడినవే. ముఖ్యంగా గూగుల్ బజ్ గ్రూపుల్లో, పుస్తకాల మీద అభిప్రాయాలు పంచుకోవడం, అప్పుడప్పుడూ కాస్త సీరియస్ చర్చలూ జరిగేవి. నచ్చని వాటి మీద విభేదించడం, నచ్చిన వాటిని గురించి పదే పదే తలచుకోవడం, పంచుకోవడం... అదో మోహం, పిచ్చి. కల్పనా రెంటాల తన బ్లాగులో తన్హాయి అనే ధారావాహిక రాయటం మొదలుపెట్టారు. వారం వారం క్రొత్త భాగం కోసం చాలామంది ఎదురుచూసేవారు. ఎంతో ఉద్వేగంతో చర్చలు జరిగేవి. నాకు తెలిసి, అచ్చు పత్రికల్లో మాదిరిగా, ఒక ఆన్‌లైన్ రచన (మామూలు బ్లాగ్ పోస్టులు మినహాయించి) గుర్తింపునీ, అభిమానాన్నీ, విమర్శలనూ దీర్ఘకాలంపాటు పొందిన వాటిల్లో తన్హాయి మొదటిది. ఒక ట్రెండ్ సెట్టర్ అని చెప్పుకోవచ్చు.

వి.బి. సౌమ్య, పూర్ణిమ తమ్మిరెడ్డిలు కలిసి నడిపిన 'పుస్తకం.నెట్' పుస్తక పరిచయాలకి, చర్చలకీ ఒక మంచి వేదిక అయ్యింది. దాని ద్వారా తెలుగులో ఏమేం కొత్త పుస్తకాలు వస్తున్నాయో తెలిసేది. అవి వెంటనే చదవగలిగే అవకాశం లేదన్న బాధ కూడా కలిగేది. చదివిన విదేశీ సాహిత్యం గురించి స్నేహితులతో పంచుకోవాలన్న తపన, నెమ్మదిగా నన్ను బజ్‌లో చిన్న పరిచయాలు రాసేలా చేసింది. స్నేహితుల ప్రోత్సాహంతో సమగ్ర పరిచయాలు రాసే ఆసక్తి పెరిగింది. అలా వ్రాసిన మొదటి పుస్తక పరిచయం పుస్తకం.నెట్‌లో వచ్చింది. అపుడే నా బ్లాగు ప్రయాణం 'పడమటి కోయిల' కూడా మొదలయింది. అక్కడ నేను రాసిన పుస్తక పరిచయాలే కాకుండా, నన్ను తాకిన, కదిలించిన ఎన్నో విషయాల గురించి తెలుగులో రాసుకునేదాన్ని. అలా నా ప్రయాణం తెలుగు అక్షరం చదవడం నుండి రాయటం వైపు మళ్లింది.

అప్పటికే కౌముది, సారంగ, వాకిలి, కినిగే పత్రికలు వైవిధ్యంతో కూడిన రచనలూ, శీర్షికలతో అందరినీ ఆకట్టుకున్నాయి. పుస్తకం చేతిలో పట్టుకుని చదవడం లేదు అన్నది తప్ప, తెలుగులో రచనలు చదవడం లేదు అన్న దిగులు చాలావరకు తగ్గింది. ఎక్కడో నా రాతలు చూసిన అఫ్సర్, కల్పనలు ప్రోత్సహించి సారంగ పత్రికలో కొన్ని వ్యాసాలు రాయించారు. వాటిని చదివిన కిరణ్‌ప్రభ, కాంతిగార్లు కౌముది పత్రికలో ప్రపంచ సాహిత్యంలో నాకు నచ్చిన పుస్తకాల గురించి ఒక శీర్షికలా రాయమన్నారు. నా ఉద్యోగమూ, పిల్లల బాధ్యతల వల్ల ప్రతీ నెలా పత్రిక వచ్చే సమయానికి అందేలా రాయలేనేమో అని సందేహపడితే, మీరు చెయ్యగలరు అని ప్రోత్సహించి రాయించారు. పద్దెనిమిది నెలలపాటు (2015 జనవరి నుండి 2016 జూన్ వరకు) నాకు బాగా నచ్చిన, కదిలించిన పుస్తకాల గురించి తెలుగులో పరిచయాలు రాసాను. ఆ తరువాత వీలున్నప్పుడల్లా చదివిన పుస్తకాల గురించి నా బ్లాగులో ఎక్కువగా తెలుగులోనే రాసు కుంటున్నాను.

గత కొద్ది సంవత్సరాల వరకూ ఇండియా నుండి పుస్తకాలు తెప్పించుకోవడం అనేది చాలా శ్రమతోనూ, ఖర్చుతోనూ కూడిన పని. అజో-విభో-కందాళం-ఫౌండేషన్ (AVFK.org) వాళ్లు ఇక్కడి నుండి ఆర్డర్ చేస్తే ఇండియాలో కొని ఇక్కడికి తెప్పించేవారు. పుస్తకాల ఖరీదు కన్నా షిప్పింగ్ చార్జీలు ఎక్కువైనప్పటికీ, కొన్నిసార్లు పుస్తకాలు తెప్పించుకునే అవకాశం కలిగింది. తరువాత కినిగే సంస్థ ఆన్‌లైన్



పుస్తకాలను అందుబాటులోకి తెచ్చింది. ఇది నాలాంటి వాళ్లకు ఒక వరం. తెలుగులోని క్లాసికల్స్ నుంచి కొత్తగా వచ్చిన వాటి వరకూ, చాలా పుస్తకాలు వెంటనే కొనుక్కుని చదువగలిగే అవకాశం కలిగింది. వారి ద్వారానే నేను దాదాపు 150 పుస్తకాలు, ముఖ్యంగా ఇతర భారతీయ భాషల్లోంచి తెలుగులోకి వచ్చిన అనువాదాలు చదువగలిగాను. లేకపోతే అవన్నీ నేనుగా కొనుక్కుని చదువుకునే అవకాశం, సమయం నాకు దొరికి ఉండేవి కావు. తెలుగు పుస్తకాన్ని మళ్లీ నాకు అందుబాటులోకి తెచ్చినందుకు ఈ రెండు సంస్థలనూ నేనెప్పుడూ కృతజ్ఞతతో తలుచుకుంటాను.

ఒక పుస్తకం చదివినపుడు నచ్చితే మెచ్చుకుని పంచుకున్నట్టే, నచ్చక బాగా అసహనాన్ని కలిగించిన వాటి గురించి కూడా అదే నిజాయితీతో రాసుకోవడం అలవాటయింది. నా ముక్కుసూటి పద్ధతి నాకు అస్మదీయులనీ, తస్మదీయులనీ కూడబెట్టింది. నేను రాసిన పుస్తక పరిచయాల గురించి తెలుసుకున్న వంగూరి చిట్టెంరాజుగారు 2017లో జరిగిన 11వ అమెరికా తెలుగు సాహితీసదస్సుకు, 2019లో ఆర్లాండోలో జరిగిన 12వ సదస్సుకీ వక్తగా ఆహ్వానించారు. ఆ వేదికల్లో నా ఆలోచనలు పంచు కోవడంతో బాటు, ఎన్నో ఏళ్లుగా అక్షరం ద్వారా మాత్రమే తెలిసిన ఎందరినో కలుసుకుని, వారి ఆలోచనలను ప్రత్యక్షంగా వినే అవకాశం కలిగింది. అది నాకు స్థానికంగా తెలుగు పుస్తకాలు చదివేవాళ్లు లేకపోవడమనే దిగులుని ఇంకా పెంచింది కూడా.

పుస్తకాల మీద నాకున్న పిచ్చిని గమనించిన రవి వీరెల్లి, 2022 సంవత్సరంలో జరిగిన ఆటా నవలల పోటీలో బహుమతికి తగిన పుస్తకాల ఎంపికలో భాగమయ్యే అవకాశం ఇచ్చారు. పుస్తకాల మంచీ చెడూ నిర్ణయించగల అర్హత నాకుందని ఎప్పుడూ భ్రమపడను. ఈ వంకన ఎక్కువ పుస్తకాలు చదవడానికి దొరుకుతాయి కదా అన్న పేరాశతో మాత్రమే ఒప్పుకున్నాను. మొదటి విడతలో వడపోసిన పుస్తకాలని రెండు మూడుసార్లు నిశితంగా చదవడం, ఇతర సభ్యులతో కలిసి ప్రతీ పుస్తకం గురించి చర్చించడం, బహుమతి పొందేవాటిని నిర్ణయించడం... చదువరిని మాత్రమే అయిన నాకు ఇవి కొత్త అనుభవాలు. ఇవన్నీ నేను ఎప్పుడూ ఊహించని అవకాశాలు. ఈ అనుభవం వల్ల నాకు ఈ పోటీలు నిర్వహించడంలో ఉండే తలనొప్పులూ, కష్టాలు కొంచెం అర్థం అయ్యాయి. నిర్వాహకుల మీద, నిర్ణేతల మీద గౌరవం కలిగింది.

ఇలా చదువరి నుంచి పోటీ న్యాయనిర్ణేత వరకూ తెలుగు సాహిత్యంతో, అక్షరాలతో నా ప్రయాణం ఊహించని విధంగా సాగింది. ఈ ప్రయాణంలో ఎందరో మంచి స్నేహితులను పొందాను. నాకు అక్షరం మీదున్న ప్రేమ పెరుగుతూ ఉండటానికి వనరు పోసిన/పోస్తున్న ప్రతీ ఒక్కరికి ఈ సందర్భంగా నా కృతజ్ఞతలు.

పరోక్షంగా ఎన్ని అవకాశాలు, ప్రోత్సాహాలు ఉన్నా, కలిసి మాట్లాడుకుని పంచుకునే అనుభవాల విలువ వేరు. ఆ అనుభవాన్ని, అనుభూతులను పాతికేళ్లుగా విజయవంతంగా పొదివి పుచ్చుకున్న అదృష్టవంతులు డిట్రాయిట్ తెలుగు లిటరరీ క్లబ్ సభ్యులు.



*పద్మ ఉండవల్లి కలం పేరు పద్మవల్లి. పుస్తకాలు, పాటలూ, స్నేహితులూ అంటే ఇష్టం. పడమటి కోయిల' బ్లాగు నిర్వహిస్తున్నారు. కౌముది మాసపత్రికలో 'పుస్తకం ఓ నేస్తం' శీర్షికలోనూ, పుస్తకం.నెట్, సారంగ పత్రికలలో వ్రాసిన కొన్ని పుస్తక పరిచయాలు రాసారు. ప్రస్తుత నివాసం డేటన్, ఒహాయోలో. వృత్తి సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్.*

కథ

✻ కొట్టం రామకృష్ణారెడ్డి

# హద్దులు

## తల్లి

ఇంకెప్పుడొస్తాడు వాడు. నాలుగు రోజులయ్యింది ఇంటికి రాక. ఎక్కడ తిరుగుతున్నాడో ఏమో. వేళకి తింటున్నాడో లేదోనని బెంగగా ఉంది. ఎందుకో ఉన్నట్టుండి గుండె వేగంగా కొట్టుకుంటూంది. గొంతు మాటి మాటికీ తడారిపోతూంది. అరచేతులకి చెమట్లు పట్టి తిమ్మిర్లెక్కుతున్నాయి. నిమిషానికొక్కసారి తలమీద చెంగు సవరించుకుని, అరచేతులు దోసిలి పట్టి దేవుడిని వేడుకుంటూనే ఉన్నా స్థిమితం లేకుండా ఉంది.



తెల్లవారింది మొదలు ఆలోచనలన్నీ వాడి చుట్టే. మూడు రాత్రులుగా కంటిమీద కునుకులేదు. వాడు లేని రోజులసలెందుకు గడుస్తున్నాయి? ఆకలిదప్పిక లెందుకేస్తున్నాయి? అసలేం జరగనట్లే అట్లా ఎట్లా ఉండగలుగుతున్నారు చుట్టుపక్కలవాళ్లు.

ఎక్కడికెళ్లిపోయాడు వీడు. తొందరగా ఇంటికొస్తే బావుండు. కనీసం ఎక్కడికెళ్తున్నాడో చెప్పన్నా వెళ్లలేదు. భగవంతుడా ఏమిటీ పరీక్ష... శిక్ష.

పెద్దాళ్లిద్దరూ ఇంటిపట్టునే ఉన్నారు. ముగ్గురు కోడళ్లూ, మనవళ్లూ, మనవరాండ్రూ, ఈయనా అందరూ ఉన్నారు. వీడొక్కడే కనిపించట్లేదు.

ఎటెళ్లిపోయాడు.

ముగ్గురమ్మాయిల ఇళ్లల్లో ఉన్నాడేమోనని నమ్మకం లేకపోయినా విచారించి లేడని తెలుసుకుంది. భయం రెట్టింపు చేసుకుంది. చిన్నకోడలిని విచారించింది, ఏమైనా చెప్పి వెళ్లాడేమోనని, ఊహూ. గుండె దడ ఉధృతమయ్యింది. స్థిరంగా ఒక దగ్గర నుంచోలేకపోతూంది, కూచోలేకపోతూంది. ఎక్కడికి వెళ్లుంటాడు? మళ్లీ మళ్లీ అదే ప్రశ్న.

ఎంత అల్లరివాడు. అందర్లో చిన్నవాడని అందరికీ గారాబమే. అందరికీ ఇష్టుడే. పెద్దవాళ్ల పట్ల ఆ వినయ విధేయతలు, చిన్నవారి పట్ల ప్రేమా ఆప్యాయతలూ ఎంత మధురంగా తెలియపరిచేవాడు. ఇష్టపడ్డాడని చుట్టాలమ్మాయినే ఇచ్చి పెళ్లి చేసుకునేంతవరకు విడిచిపెట్టలేదు. పట్టుదల వాడి నైజం. ధైర్యం వాడి ఆయుధం. నీతినియమాలకు నిలువెత్తు నిదర్శనం. కళ్లతో వాడు మాట్లాడే మాటలు పెట్టని కోటలు. ఇంకెప్పుడొస్తాడు వాడు. చూపులని తలుపుల కొక్కానికి వేలాడేసింది.

ఆ దేవుడి వైపు దృష్టి ఎప్పుడు మళ్లిందో తెలీదు. భగవంతుడి పట్ల ఆ భక్తి, ఆ తాదాత్మ్యత, అంకిత భావం నిజంగా మెచ్చుకోదగింది. రోజుకి అయిదుసార్లు నమాజు చెయ్యడం, పద్ధతిగా మసీదుకెళ్లడం గర్వంగా తోచింది. అసలీమధ్య వీలయ్యినంత ఎక్కువ సమయం మసీదులోనే గడుపుతున్నాడు. ఆ దేవుడి కరుణ, కృప వాడికి దొరకడం అద్భుతం. ఎంత భక్తి పారవశ్యంలో ఉన్నా కుటుంబాన్ని ఏనాడూ నిర్లక్ష్యం చెయ్యలేదు. అన్నలపట్ల ఎంత భయమూ, భక్తీ, గౌరవాలు చూపించేవాడో, వదినలతో కూడా అంతే మర్యాదగా మెలిగేవాడు. అందరి పట్ల శ్రద్ధాసక్తులు ఇంకా పెరిగాయి. ఒక పరిపూర్ణమైన వ్యక్తిగా, కొడుకుగా, తోబుట్టువుగా, భర్తగా, తండ్రిగా తన కర్తవ్యాన్ని ఖచ్చితంగా అవకాశం దొరికినప్పుడల్లా చూపించడం మా అందరి సంతోషాన్ని హెచ్చింపచేసింది.

దాదాపు రెండేళ్ల క్రితం కామోసు ఒక ఉద్యోగం దొరికిందని సంబరంగా వచ్చి చెప్పాడు. ఒక గోదాములో స్టోరు కీపరుద్యోగం. ఫరవాలేదు అనిపించే జీతం. ఆ భగవంతుడి కటాక్షం వల్లనే వాడి జీవితం ఒక గాడిన పడిందని అందరం మురిసిపోయాము. సంబరపడిపోయాము.

అప్పటివరకూ కనాకష్టంగా లాక్కొస్తున్న బతుకు బండి ఇంకొంచం సాఫీగా, ఒడిదుడుకులు లేకుండా ఇంకాస్త మెరుగ్గా నడవసాగింది. ఇంతపెద్ద కుటుంబానికి ఒకింత ఆలంబన దొరికిందని ఆనందపడ్డాము.



*24 ఆగస్టు, 1969న రంగారెడ్డి జిల్లాలో పుట్టిన కొట్టం రామకృష్ణారెడ్డి మొదటి కథ తీర్పు రచన మాసపత్రికలో ఫిబ్రవరి, 1994లో అచ్చ యింది. 40 పైగా కథలు రాశారు. 2019లో నూనెసుక్క ఇంకిన్ని కథలు కథాసంపుటం ప్రచురించారు. నివాసం హైదరాబాద్.*

ఫోన్ : 924 6565 824 rkrkottam@gmail.com

ముగ్గురు మగాళ్లతో పాటు నేనూ రోజూ సరిహద్దులు దాటుతూ, మళ్లీ వస్తూ, పరాయిదేశంలో పనికి కుదిరి, కుటుంబమంతా కుదురుకుంటున్న దశలో వీడి ఉద్యోగం మమ్మల్ని కాస్త గట్టున పడేసిం దనే చెప్పొచ్చు.

వీళ్లలాగా నాది కాయకష్టం చేసే పనేమీకాదు. ఆ భార్యాభర్తలకి ఉద్యోగాలున్నాయి. మా యజ మానురాలి పిల్లల బాగోగులు చూసుకునే పని. అమ్మాయిది బడికెళ్లే వయసు. అబ్బాయి చంటోడు. అమ్మాయిని స్కూలుకి తయారుచేయడం, దిగబెట్టి మళ్లీ తీసుకురావడం. మధ్యలో చంటోడిని చూసుకో వడం. అంతే. పెద్ద కష్టమైన పనేమీకాదు. నాకు ఇష్టమైన పనే. నా మనవళ్లూ మనవరాండ్రతో అలవా టైన పనే. నన్ను బాగా చూసుకుంటారు. ఒక కుటుంబ పెద్దకి దొరికే గౌరవ మన్ననలు నాకు లభిస్తున్నాయి.

ఎవ్వరికీ చెప్పా పెట్టకుండ ఎక్కడికెళ్లి ఉంటాడు వీడు. వాడుద్యోగం గురించి ఉజ్జాయింపుగా విషయా లేం తెలీవు. అప్పుడప్పుడు వాడి దగ్గర ఉండాల్సిన దానికన్నా ఎక్కువ డబ్బు కనపడేది. కష్టపడి పనిచేసి నందుకు 'బక్షీసు' దొరికేదని చెప్పేవాడు. ఎప్పుడో ఒక్కసారి రాత్రి డ్యూటీ అని వెళ్లొచ్చేవాడు అంతేగానీ పెద్ద అనుమానాస్పదంగా వాడెప్పుడూ కనిపించలేదు. చెడలవాట్లు బొత్తిగా లేవు. స్నేహితులు తక్కువ. ఎవర్నడగాలి వీడి వివరాలు?

ఈ రోజు శనివారం. సెలవురోజు. సరిహద్దులు దాటి ఆ దేశానికి వెళ్లనవసరంలేదు. ఈరోజు వారి సంప్రదాయం ప్రకారం, వారి దేవుడికోసం కేటాయించ బడిన రోజు. సంబరాలు జరుపుకునే రోజు. ఎక్కడున్నా వారంతా ఈ శనివారం రోజు పూర్తిగా కుటుంబానికీ, దేవుడికీ అంకితమయ్యే రోజు. వారికి సెలవైతే మాకూ సెలవే. అందుకే మేమందరం ఇంట్లోనే ఉన్నాము. వీడొక్కడే లేడు.

ఎక్కడికెళ్లి ఉంటాడు వీడు?

**భార్య**

ఎప్పుడొస్తాడితను. అతనికోసం ఎదురుచూసీ చూసీ కళ్లు కాయలుకాచేలా ఉన్నాయి. ఏ పనీ చెయ్య



డానికి మనస్కరించడం లేదు. చూపులు ద్వార బంధానికి వేలాడేసి కూర్చున్నాను. ఇంత బాధ్యతా రహితంగా ఎప్పుడూ ఉండలేదితను.

ఇంకెప్పుడొస్తాడు.

చెయ్యాల్సిన పనులన్నీ యాదృచితంగా జరిగి పోతున్నాయి. మనసతని వెనకాలే తిరుగుతూంది. కనీసం కబురన్నా పంపించొచ్చుగదా?

ఇవ్వాల్టికి నాలుగు రోజులు. ఆరోజు పొద్దున ఉద్యోగానికి అని వెళ్లిన మనిషి ఇప్పటివరకు ఐపు లేడు. అన్ని వాకబులూ అయిపోయాయి, జాడ తెలీట్లేదు.

ఇంకాసేపట్లో వచ్చేస్తాడు. ఇంకొచ్చేస్తాడు. ఈ నిమిషమో, మరు నిమిషానికో వాకిట అతని సవ్వడి వినిపిస్తుందని కళ్లకి చెవులు మెలేసి చూస్తూ వింటు న్నాను. జాడ లేదు.

అంతా మామూలుగానే ప్రవర్తిస్తున్నట్లు నటిస్తు న్నారనిపిస్తూంది. కానీ ఎదలోపలి అలజడి తెలిసి పోతూనే ఉంది. రావాలి. వచ్చేస్తాడు.

ఇంకెప్పుడొస్తాడు.

పెళ్లికి ముందు ఈ ఇంటి దారులన్నీ మా ఇంటి వైపే ఉండేవి. గంట గడవనిచ్చేవాడు కాదు. పూట పోనిచ్చే ప్రసక్తేలేదు. రోజులకి క్షణాలు గుదిగుచ్చే ప్రయాస. నేను కనిపించకపోతే నిమిషాల్ని నిలువరించే ప్రయత్నం. ఎక్కడెక్కడని తిప్పేవాడు. 'పట్టణం'లోని గల్లీలన్నీ మావే. ఈ చుట్టుపక్కల మమ్మల్నెరుగని వారు ఎవరూ లేరు. అందరి కళ్లల్లో పడ్డాము. అందరి నోళ్లల్లో నానాము. కొనిపించని వస్తువు లేదు, తినిపించని పదార్థం లేదు. అలా ఇలా ఇప్పుడు ఎలా ఉండగలుగుతున్నాడు. వచ్చేస్తున్నాడేమో?

ఇంకా రాడేం? ఏం మనిషి?

ఇంతకు ముందు ఇలా లేడు. ఉద్యోగం వచ్చిన తరువాతేగా పెళ్లయ్యింది. ఎన్నెన్నెన్నెన్ని సందేశాలూ! అలుపెరుగకుండా, అలసట లేకుండా, ఆలస్యం చెయ్యకుండా... సందేశాల ప్రవాహం. ఫోన్‌ని క్షణం విడిచిపెట్టేవాడు కాదు, ఈ ఉజ్జోగంలో చేరాక ఫోన్‌కు అనుమతి లేదని వాడ్డం మానేసాడు. ఇంటికొచ్చాక కూడా ఫోన్‌ని ముట్టుకునేవాడు కాదు. పూర్వం ఎప్పుడూ చేతిలో ఫోన్, చెవుల్లో ఇయర్ ప్లగ్‌తోనే కనిపించేవాడు. ఇప్పుడిలా ఎందుకు మారిపోయాడు. దీన్నెలా అర్థం చేసుకోవాలో తెలీడంలేదు.

సంవత్సరం తరువాత కొడుకు పుట్టాడని ఎంత సంబరపడ్డాడనీ. ఆ దేవుడికి పదే పదే కృతజతలు తెలుపుతూ, పెద్దవాళ్ల అశీర్వాదాలు తీసుకుంటూ సందు సందంతా మిఠాయిలు పంచి పెట్టాడు. ఉద్యోగ సమయం తప్ప మిగతా సమయమంతా కొడుకుతోనే గడిపేవాడు. గుండెల మీద నుంచో పెట్టుకుని, సుకుమారమైన ఆ కాళ్లతో దరువులు వేయించుకునేవాడు. వెల్లకిలా పడుకుని తన కాళ్లపైన పడుకోపెట్టుకుని పాటలు పాడుతూ ఉయ్యాల లూగించేవాడు. తన తల్లి చెంగు కప్పుకుని కొడుకుతో దోబూచులాడేవాడు. ఎన్నెన్ని బొమ్మలూ, ఆట వస్తువులూ అంగడంతా వెతికి వెతికి మరీ తెచ్చాడు. ఈసారి ఇంకెన్ని కొత్త బట్టలూ, బొమ్మలూ తీసుకొస్తాడో?

ఇంకెప్పుడొస్తాడు.

చిన్నవాడి కళ్లు తండ్రిని వెతుక్కుంటున్నాయి. అతను ఉద్యోగం నుంచి వచ్చే సమయానికి గుమ్మానికి అతుక్కునే ఉండేవాడు. మళ్లీ మళ్లీ అంబాడుతూ వెళ్లి గుమ్మందగ్గరే తారట్లాడుతున్నాడు.

ఇప్పుడో... ఇంకాసేపట్లో వచ్చేస్తాడు. వస్తాడా?

తోడబుట్టినవాళ్లూ, తోడికోడళ్లూ చూసే జాలి చూపులకి కళ్లు జాలువారుతున్నాయి. పిల్లలంతా కలిసి చిన్నోడిని మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తూ రకరకాల ఆటలు ఆడిస్తున్నారు. బిస్కెట్లూ, పిప్పరమెంట్ల తాయిలాలు చూపిస్తూ వాడి దృష్టి మళ్లిస్తున్నారు.

నా దృష్టిని ఎటు మళ్లించుకోవాలో అర్థం కాకున్నది. నాకే తాయిలాలు కావాలో కేవలం అతనికే తెలుసు. నన్నెట్లా బుజ్జగించాలో, ఎలా మభ్యపెట్టాలో అతనికి మాత్రమే తెలుసు. నా సమస్తం అతనికి తెలుసు. నా ప్రేమా, కోపం, భయం, ఆసక్తి, ఆందోళన,

ఆనందం, సుఖం, సంతోషం అన్నీ... అన్నీ. సర్వస్వం అతనికి తెలుసు. అతనెప్పుడొస్తాడో ఎవర్నడిగి తెలుసు కోవాలి.

వస్తాడు. తప్పకుండా వస్తాడు. రాకెక్కడికిపోతాడు.

ఎప్పుడెప్పుడెప్పుడెప్పుడొస్తాడు.

భీకరమైన శబ్దం వినిపించింది.

దూరాన అక్కడెక్కడో ఒక గ్రహ శకలం భూమిని ఢీ కొన్నట్లుంది. చెవులు చిల్లులు పడేట్లు, పిడుగులు కురుస్తున్నట్లు చుట్టుపక్కలంతా దద్దరిల్లిపోయింది.

అప్రయత్నంగా చిన్నోడిని గుండెలకు హత్తుకుని ఇంటి బయటికి పరుగు తీసాను ఇంట్లోని అందరితో పాటు. అప్పటికే జనాలంతా వీధుల్లోకి వచ్చేసి తూర్పు వైపుగా చూడసాగారు.

వరస పేలుళ్ళ శబ్దాలు దూరంగా వినిపిస్తున్నాయి ఆ దేశం వైపు నుంచి.

మా వెనకవైపు నుంచి, తలలమీదుగా రాకెట్లు దూసుకుపోతున్నాయి. మిన్ను విరిగి మీద పడేట్లుగా శబ్దాలు దాదాపు అరగంటపాటు వినిపిస్తూనే ఉన్నాయి. వీధుల్లోకి వచ్చినవారంతా తర్జనభర్జన పడసాగారు. ఎటుచూసినా కేకలు, అరుపులు. క్షణాల్లో పరిస్థితులు మారిపోయాయి. కిక్కురుమనకుండా ప్రజలంతా ఇళ్ళల్లోకి దూరి తలుపులు వేసుకున్నారు.

ఇంట్లోకి వచ్చేసరికి టీవి చూస్తున్నారందరూ. ఎప్పటిలాగే మామూలు ప్రోగ్రాములు వస్తున్నాయి టీవీలో. చానల్స్ అన్నీ మార్చి మార్చి చూస్తున్నారు, ఏ మార్పూ లేదు.

దారుణమైన శబ్దాలు మాత్రం వినిపిస్తూనే ఉన్నాయి. రాకెట్లు దూసుకుపోతున్న చప్పుళ్ళు, బాంబులు కురుస్తున్న చప్పుళ్ళు, తుపాకులు పేల్చిన శబ్దాలు. ప్రాణాలు ఉగ్గబట్టుకుని టీవీలకి అతుక్కు పోయాము.

తొందరగా ఇతనొస్తే బావుండు. ఇంకెప్పుడొస్తాడు.

ఉదయం తొమ్మిదిన్నర దాటింది. సమయం భారంగా గడుస్తూంది. పిల్లలు దిక్కులు చూస్తున్నారు. మా పరిస్థితీ దాదాపు అట్లాగే ఉంది. అప్పటికే ఫలహారాలు తినేసి ఉన్నాము. మధ్యాహ్న భోజనాల ఏర్పాట్లు మొదలుకాలేదు. మర్చిపోయాము. ఒక నాలుగు గంటల తరువాత విషయం టీవీల ద్వారా తెలిసింది.

**తల్లి**

బయట పరిస్థితులు ఆందోళన రేకెత్తించేట్లుగా ఉన్నాయి. గంటకో పుకారు వీధుల్లో స్వైరవిహారం చేస్తున్నది. నగరమంతా అట్టుడికినట్లు ఉడికి పోతూంది. ఇళ్ళల్లోని జనాలంతా వీధుల్లో గుమికూడి చర్చించుకుంటున్నారు. ఏదో ఉపద్రవం ముంచు కొస్తున్నట్లు, మీదపడేటట్లుగా ఉన్నాయి అందరి మొహాలు. భయం అందరి కళ్లల్లో ప్రస్ఫుటంగా కనిపి స్తూంది. కాళ్లు తడబడుతున్నాయి. కళ్లు తడిబారు తున్నాయి. ఏదో జరగబోతూందని మనసంతా అలజడిగా ఉంది.

దిక్కులు పిక్కటిల్లేలా చప్పుళ్లు. ఏదో ఉత్పాతం మీదపడేటట్లుగా ఉంది. టీవీలకతుక్కుపోయి కూచున్నాము. మూడుగంటలు అత్యంత భారంగా గడిచాయి. ఎట్టకేలకు చానల్సు మారుస్తున్నప్పుడు విషయం వెలుగులోకి వచ్చింది.

అనధికారకంగా ఈ దేశాన్ని పాలిస్తున్న, శాసిస్తున్న ఉగ్రమూకలు, మేము రోజూ సరిహద్దులు దాటి పనులు చేసుకుని, అంతో ఇంతో సంపాదించుకుని కుటుంబాలని పోషించుకుంటున్న ఆ పరాయి దేశం మీదకి విరుచుకుపడుతున్న విషయం.

సరిహద్దు కంచెలు తెంచుకుని, భారీ మందు గుండు సామగ్రితో, భూమార్గం గుండా, సముద్ర మార్గం గుండా, చొచ్చుకుని లోపలికి వెళ్లి వాళ్ల దేవుడి ప్రార్థనలో నిమగ్నమైన వాళ్లని, సెలవు రోజుని పిల్లా పాపలతో సంతోషంగా గడుపుతున్న వారిమీద విచక్షణా రహితంగా సామాన్య ప్రజల మీద కాల్పులు జరుపుతూ ఊచకోత కోస్తున్న విషయం.

మా గుండెలవిసిపోయాయి. అచేతనులమై పోయాము. 'దేవుడా రక్షించు ఆ ప్రజలని, కాపాడు ఆక్కడివారిని. వాళ్లంతా క్షేమంగా ఉండేటట్లు చూడు

తండ్రీ,' అని వేడుకోవడం తప్ప ఏ విధమైన సహాయ సహకారాలు అందించలేని నిస్సహాయులము,' అని పదేపదే దేవుడిని తలుచుకుంటూ చేష్టలుడిగి కూచున్నాము.

ఇన్ని దారుణాలు జరుగుతూ ఉంటే, ఇంత అలజడి రేగుతూ ఉంటే, పట్టణమంతా కలకలంగా ఉంటే ఎక్కడికెళ్లిపోయాడు వీడు. ఇంటిల్లిపాదీ వాడి ఆనవాలు కోసం ఆందోళన చెందుతూ ఉంటే ఎటెళ్లి పోయాడు.

తలుపులు బిగదీసుకుని బిక్కుబిక్కుమంటూ కూచున్నాము. కళ్లు తలుపులవైపూ, టీవీ వైపూ... అటూ ఇటూ కదులుతూనే ఉన్నాయి. చప్పుళ్లు పేట్రేగి పోతున్నాయి. పక్కలో బాంబు పడ్డట్లే భూమి కంపించి పోతూంది. తలుపులు, కిటికీ రెక్కలు కొట్టుకుంటు న్నాయి. గోడలు కదిలిపోతున్నాయి. ఇంట్లో ఉన్న వస్తువులన్నీ అల్లల్లాడిపోతున్నాయి. పిల్లలు తల్లడిల్లి పోతున్నారు. పెద్దల ఎదల్లో మొహం దాచుకుని రాబోతున్న ఏడుపుని ఆపుకుంటున్నారు. పెద్దలు ఆకాశం వైపు చూస్తూ దోసిలి పట్టుకుని దేవుడిని స్మరించుకుంటున్నారు.

మధ్యాహ్న భోజనాలు మరిచిపోయారందరూ. సమయం దీనంగా దొర్లుతూ ఉంది. అదృష్టవశాత్తూ టీవీలు నిరంతర ప్రసారాలు చేస్తూనే ఉన్నాయి.

క్షణానికో కొత్త విషయం తెలుపుతూనే ఉన్నారు.

ఆ దేశం మీద దాడి చేసి ప్రజలని దొరికిన వారిని దొరికినట్లే నరసంహారం చేస్తున్నారు.

చిన్నా పెద్దా అని లేదు. పిల్లా పీచు అని లేదు. ముసలీ ముతక అని లేదు. ఆడా మగా అని లేదు. ఉన్నోడు లేనోడు అని లేదు. అందరినీ పొట్టన పెట్టు కుంటున్నారు.

తలుపులని పేల్చేసి, ఇళ్లల్లోకి చొచ్చుకువెళ్లి దొరికినవారిని దొరికినట్లే నరికేస్తున్నారు. ఆడవాళ్లని ఆక్రమించేస్తున్నారు. తాతల తండ్రుల వయసున్న వాళ్లని లాక్కెళ్లి బందీలుగా చేసుకుంటున్నారు.

వాడు... వాడేనా. టీవీలో చూపిస్తున్నారు. ఆ ముసలావిడని నడిరోడ్డు మీదికి లాక్కెళుతున్నది



వాడేనా? వాడే! ఆవిడకి తన వయసుండదూ? నడి బజార్లో నిల్చోపెట్టి తలమీద తుపాకీ ఎక్కుపెట్టి, ఆవిడ మెదడులోకి తూటాలు నింపుతుంది వాడే కదూ... అవును వాడే.

దేవుడా ఇవన్నీ చూడడానికా బతికుంది. కళ్లు తిరుగుతున్నట్లయ్యి స్పృహ తప్పింది.

**భార్య**

కళ్లు బైర్లు కమ్మినట్లయ్యింది. ఇంట్లో ఉన్న వారంతా కండ్లు విప్పార్చుకుని టీవీ వంకే చూస్తున్నారు. ఒక నమ్మలేని నిజాన్ని చూస్తున్నారు. చేతిలో తుపాకీ, కళ్లల్లో క్రౌర్యం, మాటల్లో మౌఢ్యం, చేతల్లో దౌర్జన్యం, కదనంలో కాఠిన్యం వెరసి నిలువెల్లా విషతుల్యం.

ఇంకా ఎందుకు బతికుంది తను. ఇలా ఇతన్ని చూడడానికా. ఆ ఇంట్లోకి చొరబడింది అతనే. తూటాలు పేలుస్తూ లోపలికి దూసుకెళ్లాడు. ఆవిడెవరో ఆమెని చెరబట్టి చెరుస్తున్నది అతనే. అడ్డొచ్చిన పిల్లవాడు. అవును చిన్న కుర్రాడు. మా చిన్నాడి వయసే. తెలుస్తూనే ఉంది. ఆ పసివాడి గుండెల్లో తుపాకి ఎక్కుపెట్టి తూటాలు కాల్చింది అతనే. ఆ చిన్నవాడిని, ముక్కుపచ్చలారనివాడిని... అలా ఎలా? తనకులాగే వాడికీ ఒక తండ్రుంటాడనే తలంపే రాలేదా? ఆమె మీద అంతమంది ఎందు కలా పడ్డారు. వాళ్లల్లో ఇతనూ ఉన్నాడా. భగవంతుడా... ఇతన్నా నేను ప్రేమించింది. ఆ బాంబులేవో నా మీదెందుకు పడవూ?

దేశం కోసం పోరాడితే యోధుడంటారు. సైన్యంలో చేరి శత్రువుపై పోరాడితే దేశభక్తి అంటారు కదా? మరి ఇతను దేనికోసం పోరాడుతున్నాడు. ఎవరితో కలబడుతున్నాడు. ఏమనాలి ఇతన్ని. సైనికులు ఎప్పుడూ ఇలా సామాన్య ప్రజల మాన ప్రాణాలు దోచుకోరు.

ఇంట్లో ఉన్న వాళ్లందరూ సిగ్గుతో తలలు వంచుకున్నారు.

అదిగో మళ్లీ టీవీలో కనిపిస్తూనే ఉంది. అతనే... అతనే. కాదు వాడు. ఒక నడీడు స్త్రీని వివస్త్రని చేసి, జీపుపైకి ఎక్కించి... చుట్టూ ఈ పైశాచిక మూక చేరి విజయోత్సవాలు చేసుకుంటూ... ఆ దేవుడిని ఎందుకు స్తుతిస్తున్నారు.

దేవుడు అలా చెయ్యమనడు కదా? అలా చెయ్యమనేవాడు దేవుడెందుకవుతాడు.

తలకాయ పేలిపోతే బావుండు. ఇదంతా ఈ రోజే కదూ జరిగిందీ.

చీకట్లు ముసురుకుంటున్నాయి. పిల్లవాడాకలికి ఏడుస్తున్నాడు. దగ్గరికి తీసుకుని గుండెల్లోకి పొదువు కున్నాను.

అంతా నిశ్శబ్దంగా ఉన్నారు. శూన్యంలోకి చూస్తున్నారు. కన్నీరెందుకు రావడంలేదు. ఎందుకింకి పోయాయి. ఎందుకడుగంటుకుపోయాయి.

**తల్లి, భార్య**

ఇంకా పూర్తిగా తెల్లవారలేదు. ఇంట్లోని వారంతా జీవచ్ఛవాల్లా ఇంటినిండా పడి ఉన్నారు. నిద్రపోనూ లేదు. మెలకువగానూ లేరు. బతికున్నారు అంతే.

అంతలో గుమ్మం దగ్గర శబ్దమయ్యింది. ఎవరో పిలుస్తున్నారు. ఒక్కసారిగా తెప్పరిల్లారందరూ. ఒకరి మొహాలు ఒకరు చూసుకున్నారు.

అతనే.

అతను రాడు. ఇంకెప్పటికీ రాడు. అసలెప్పటికీ రానే రాడు.

మెల్లిగా పిలుస్తున్నది వాడే. ఇంట్లో ఉన్నవారం దరినీ పేరుపేరునా... ఒక్కొక్కరినీ పిలుస్తున్నాడు.

వాడెళ్లిపోయాడు. వెళ్లిపోయాడెక్కడికో. ఎటో వెళ్లిపోయాడు.

మేమంతా సరిహద్దులు రోజూ దాటుతూనే ఉన్నాము. కానీ ఏనాడూ హద్దులు దాటలేదు. సరిహద్దులు దాటొచ్చు, హద్దులు దాటకూడదు.

అదృష్టవశాత్తూ మా అందరి చెవులు విని పించడం మానేసాయి.

❖ డా. కెవిఎస్ రామారావు

## తెలుగు వ్యావహారికానికి తొలి వ్యాకరణం

# వెల్చేరు నారాయణరావు 'తెలుగుదారి'

చివరికి ఇంతకాలానికి వ్యావహారిక తెలుగుభాషకి ఒక నిర్దిష్టమైన వ్యాకరణం వెలువడింది. విచిత్రం కాని విచిత్రం ఏమిటంటే దీన్ని రాయటానికి ఒక ప్రత్యేకమైన అనుభవం, అర్హత వున్న వ్యక్తి కావలసి రావటం.




వెల్చేరు నారాయణరావు యాభై ఏళ్లకి పైగా తెలుగు రాని, తెలుగు మాతృభాష కాని, అసలు తెలుగంటే ఏమిటో కూడ తెలియని పిల్లలకి తెలుగు బోధించే అధ్యాపకుడిగా ప్రత్యేకమైన అనుభవం వున్నవాడు. అదీ ఇంగ్లీష్ మాధ్యమంలో తెలుగు బోధించినవాడు. కఠినమైన ప్రశ్నలు అడగలేని చిన్నపిల్లలకి కాదు, అధ్యాపకులని లోతైన ప్రశ్నలతో మట్టిగరిపించగల అమెరికన్ కళాశాల విద్యార్థులకి. అందునా ప్రపంచంలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాల్లో ఒకటైన యూనివర్సిటీ ఆఫ్ విస్కాన్సిన్, మేడిసన్‌లో. అంతే కాదు, తెలుగు సాహిత్యాన్ని విస్తృతావలోకనంతో మథించి వందలకొద్ది పరిశోధనాపత్రాల్ని, ఎన్నో కొత్త పుంతల్ని వేసే గ్రంథాల్ని ప్రచురించి (ఇండియాలోలా సొంత ఖర్చుల్తో కాదు సుమా, ప్రపంచప్రఖ్యాత ప్రచురణసంస్థల ద్వారా) తులనాత్మక ప్రపంచసాహిత్య (Comparative Literature) పరిశోధకుడిగా విశ్వవిఖ్యాతి గడించినవాడు. తన యాభై ఏళ్ల పైబడిన తెలుగు బోధనానుభవాన్ని రంగరించి నారాయణరావు తయారు చేసిన ఏకైక వ్యావహారిక తెలుగు వ్యాకరణగ్రంథం 'తెలుగుదారి.'

'తెలుగుదారి' పూర్వోత్తరాల గురించి చర్చించే ముందు తెలుగు భాష స్వభావాన్ని గురించి నారాయణరావు వెలువరించిన విస్మయకరమైన ఒక లోచూపు గురించి చెప్పుకుతీరాలి. అది తెలుగుభాష 'క్రియాపద కేంద్రక'మైందన్నది. అంటే తెలుగుభాషా వాక్యాల్లో ప్రముఖస్థానం క్రియాపదానిది. ఇందుకు ఒక ప్రబల నిదర్శనం విశేషణాల నుంచి వస్తుంది- ఆంగ్లం లాటి భాషల్లో నామవాచకానికి బలం చేకూర్చుతూ ఎన్నో విశేషణాలుంటాయి (adjectives) కాని తెలుగులో అత్యధికంగా వున్నవి క్రియావిశేషణాలు (adverbs), నామవాచక విశేషణాలు కావు.

ఆంగ్లం లాటి భాషల్లో వాక్యస్వరూపం 'నామవాచకం' చుట్టూ తిరుగుతుంది. అంటే ఒకే క్రియాపదం ఏ నామవాచకానికైనా అలాగే వుంటే 'సహాయక క్రియాపదం' (auxiliary verb) ఆ నామవాచకం తాలూకు కాలం, మనఃస్థితి, లేదా స్వరాన్ని తెలియజేస్తుంది. ఉదాహరణకు He is walking, You are walking, I am walking అన్న వాక్యాలు చూస్తే అన్నింటిలోనూ క్రియ ఒక్కటే. సహాయక క్రియ



మాత్రమే నామవాచకాన్ని సూచిస్తుంది, అనుసరిస్తుంది (is, are, am). ఇదే విషయం తెలుగులో చెప్పాలంటే 'అతను నడుస్తున్నాడు, మీరు నడుస్తున్నారు, నేను నడుస్తున్నాను' అంటాం. ఇక్కడ క్రియాపదమే రూపాంతరం చెందుతుంది. సహాయక క్రియతో పనేలేదు. తెలుగుభాషలో క్రియకు అత్యంత ప్రాధాన్యత వున్నదని, మనం వ్యక్తీకరించదలుచుకున్న భావాలు చాలావరకు క్రియారూపాన్ని మార్చటం ద్వారా సాధిస్తామనేది నారాయణరావు గమనించి విస్తృతంగా విశ్లేషించిన అంశం. ఒకసారి ఈ కీలకాన్ని పట్టుకుంటే తెలుగు నేర్పటం, నేర్చుకోవటం చాలా తేలికవుతుందన్న ప్రతిపాదన, అదెలా సాధ్యమో సహేతుకంగా, సవిస్తరంగా, సోదాహరణంగా, సాధికారంగా వివరించటం ఈ గ్రంథం తెలుగుభాషకు చేసిన ఒక మహోపకారం. జిజ్ఞాసువులకు ఆలోచనామృతం.

ఇంతవరకు తెలుగు విద్యావంతులు తెలుగు భాష క్రియాత్మకం అన్న విషయాన్ని గమనించక పోవటం, ఆంగ్లంలాగా నామవాచకాత్మకం అని భ్రమించటం అనేక దురదృష్టకర పరిణామాలకు దారి తీసింది. ఇందుకు ఒక ప్రబల ఉదాహరణ వార్తా పత్రికలు: వీరు ఆంగ్లభాషాపత్రికల్ని అనుసరిస్తూ కృత్రిమమైన తెలుగుని తయారుచేసి భాషకు విపరీతమైన అపకారం చేశారు. ఉదాహరణకు ఆంగ్లంలో Thief caught అన్న శీర్షిక ఉందనుకోండి. ఇదే భావాన్ని తెలుగులో చెప్పాలంటే 'దొంగ పట్టివేత' అని తయారుచేశారు, 'దొంగ దొరికాడు' అనే సహజ, సరళ వాక్యాన్ని వదిలేసి. ఇప్పుడు ఎక్కడ చూసినా నామవాచకాంత శీర్షికలే! 'రహస్యం వెలికితీత', 'దుష్టశక్తుల ఏరివేత'- ఇలా కొత్తకొత్త పదజాలాన్ని సృష్టించి మరీ శీర్షికలని తయారుచేశారు వీరు. ఎందాకో అక్కర్లేదు, ఈ రోజు వచ్చిన శీర్షికలు కొన్ని గమనించండి- 'సహాయం కోసం జనం ఎదురు చూపులు', 'గంట కురిసిన వర్షానికే మునిగిన సెక్రటేరియట్', 'స్కూళ్లకు సెలవు', 'బాంబ్ పేల్చిన రఘురామ', 'బొక్కబోర్లాపడ్డ నేతలు', 'మరో 4 గంటల్లో ముంచుకొస్తున్న ముప్పు', 'ఆ ప్రాంతాల్లో ఫుల్ ట్రాఫిక్‌జాం', 'పొంగుతున్న నాలాలు కొట్టుకుపోతున్న కార్లు', 'హైదరాబాద్‌లో కుండపోత వర్షం'. ఇవన్నీ కృత్రిమ శీర్షికలే, తెలుగుభాష స్వరూపాన్ని అర్థం చేసుకోకుండా దున్నపోతు ఈనిందంటే దూడని కట్టెయ్యమన్న సామెతగా ఒకరిని చూసి ఒకరు అర్థం పర్థం లేని నామవాచక రూపాల్ని తయారుచేసి జనం మీదికి వదుల్తున్నారు. కొందరు టీవీ యాంకర్లు ఏకంగా 'నేను సుబ్బారావు' వంటి తలాతోకా లేని వాక్యాల్ని తయారుచేసి ప్రేక్షకులు అంతకుముందు తెలిసిన తెలుగుని కూడ మర్చిపోయేలా చేస్తున్నారు. బుద్ధున్న ఎవడైనా 'నేను సుబ్బారావుని' అంటాడా లేక 'నేను సుబ్బారావు' అంటాడా? కనీసం మన పత్రికలు, టీవీలవారు ఈ పుస్తకాన్ని చదివి తెలుగు స్వరూప స్వభావాల్ని గ్రహించి భాషకు, జాతికి ఇప్పటివరకు చేసిన అపచారాన్ని, అపకారాన్ని సరిదిద్దుకుంటారని ఆశిద్దాం.

క్రియాత్మకమైన తెలుగు స్వభావాన్ని తేటతెల్లం చేయటానికి ఈ గ్రంథం నాలుగింట మూడువంతులు క్రియ గురించే కావటం విశేషం. క్రియ, అది వివిధ భావాల్ని ప్రత్యక్షీకరించటానికి ఎలా రూపాంతరం చెందుతుంది అనేది తెలుగు గురించి ఏమాత్రం

కుతూహలం వున్నవారైనా ఈ గ్రంథం చదివి తెలుసుకోవాలి.

*

మన పిల్లలకు ఇంగ్లీష్ ఎలా నేర్పాలో మనకు బాగానే తెలుసు. ఇందులో వందేళ్లకు పైగా అనుభవం వుంది. ఇంగ్లీష్ వ్యాకరణం (గ్రామర్) ఇందులో ఓ ముఖ్యాంశం. ఆ వ్యాకరణంలో గట్టి పట్టు వున్న అధ్యాపకులు మనకు చాలామందే వున్నారు. బహుశః ఇప్పుడు బ్రిటన్‌లో కన్నా ఇండియాలోనే ఇంగ్లీష్ వ్యాకరణంలో దిట్టలు ఎక్కువ ఉన్నా ఆశ్చర్యపోనక్క ర్లేదు.

అదే తెలుగు విషయానికి వచ్చేసరికి మనం చాలా వెనకబడి వున్నాం. తెలుగు మాతృభాషగా వున్న పిల్లలకి వాడుక తెలుగు ఎలా నేర్పాలో మనం నేర్చు కోలేదు. పెద్దలకే తెలియని విషయం పిల్లలకి ఎలాగూ బోధించలేం కదా!

20వ శతాబ్దం తొలినాళ్లలో 'గ్రాంధిక తెలుగు', 'వ్యావహారిక తెలుగు' గురించి పెద్ద ఎత్తునే చర్చలు జరిగాయి. గ్రంథాల్లో వుండే తెలుగు వాడుకలో రాయటానికి, మాట్లాడటానికి పనికిరాదని గిడుగు రామమూర్తి వంటివారు గట్టి పట్టుదలగా వాదించారు, నిరూపించారు కూడ. అయితే వాళ్ల వాదాలు గ్రాంధిక తెలుగు పనికిరాదని తేల్చటానికి తప్ప వ్యావహారిక తెలుగు స్వరూపం ఏమిటో నిర్దేశించటం మీద ధ్యాస చూపించలేదు. 'అదేమిటో అందరికీ తెలిసిందే, వేరే చెప్పాల్సిన పనిలేదు,' అన్నట్టు వ్యవహరించారు వారు. మహా అయితే కొందరు గురజాడ 'కన్యాశుల్కా'న్ని చూపించి 'దాన్లో వున్న తెలుగుని అనుసరించండి, చాలు,' అన్నారు. అక్కడే బోలెడంత గందరగోళానికి పునాదులు వేశారు.

'కన్యాశుల్కం''లో వున్నది పాత్రోచిత భాష కాని వ్యావహారిక భాష కాదు. అందులో పాత్రలు ఎవరి ప్రాంతం, కులం, ఆర్థిక సామాజిక నేపథ్యాలని ప్రతిబింబించే భాషలో వాళ్లు మాట్లాడతారు, అంతే. ఆ భాషని అనుసరించమంటే, ఏ పాత్ర భాషని అనుసరించాలి అన్న మీమాంస వచ్చి కూర్చుంటుంది. గిరీశం మాట్లాడే భాష, రామప్పంతులు మాట్లాడే భాష ఒకటి కాదు; మధురవాణి మిగిలిన పాత్రల్లా మాట్లాడదు. పూటకూళ్లమ్మ పట్టే వేరు. ఇలా ఏ పాత్రకి ఆ పాత్రే. ఎవరి భాష వారిదే. పిల్లలకి నేర్పాలంటే వీటిలో ఏది సరైంది? నిజానికి ఏదీ కాదు.

పోనీ మనకు ఇప్పటికే వున్న వ్యాకరణాల్ని పాటిద్దామా అంటే పిల్లలకి చెప్పటానికి మనకున్న ఒకే ఒక్క వ్యాకరణం చిన్నయసూరి 'బాల వ్యాకరణం.' దాన్ని ఆయన చక్కగానే రాశాడు. అయితే ఆ వ్యాకరణాన్ని వాడుతూ ఆయనే రాసిన పంచతంత్ర భాగాలు 'మిత్రలాభం', 'మిత్రభేదం' చూస్తే ఇట్టే తేలి పోతుంది అది నిత్యవ్యవహారాల్లో రాయటానికి, మాట్లాడటానికి వాడగలిగే భాష కాదని. నిజానికి దాని గమ్యం మన పద్యగ్రంథాల్లో వాడిన భాష స్వరూపాన్ని వివరించటం, వ్యావహారికభాషని కాదు. అంచేత మనం నిత్యవ్యవహారాల్లో రాసే, మాట్లాడే భాషకి బాల వ్యాకరణం ప్రమాణం కాదు, కాలేదు.

ఇలా మనం రెంటికీ చెడ్డ రేవళ్లం అయాం. గ్రాంధికభాష అందామా, అది అందరికీ అందని చందమామ. వ్యావహారిక తెలుగు అందామా అది ఎలా వుండాలో తెలుసుకుందామంటే అలాటి ప్రమాణగ్రంథాలే లేకుండాపోయాయి. దీంతో ఎవరికి తోచినట్టు వారు రాయటం, సినిమాల్లో టీవీల్లో మాట్లాడటం, పిల్లలూ పెద్దలూ వాటి నుంచే ఎలా రాయాలో మాట్లాడాలో తెలుసుకోవలసి రావలసిన దుస్థితి తెలుగుకి తెచ్చిపెట్టుకున్నాం.

ఈ గ్రంథం తాలూకు ఒక ముఖ్యవిశేషం ఇది అవసరానికి అనుగుణంగా తెలుగు, ఇంగ్లీషుల మిశ్రమంగా వుండటం. దీనివల్ల తెలుగు చదవటం, మాట్లాడటం రాని (అంటే అక్షరాలు చదవటం కాదు, తప్పుల్లేని వాక్యాల్లో తమ భావాల్ని వ్యక్తీకరించగలిగే

కనీస పరిజ్ఞానం లేని) నేటితరాలకి వ్యావహారిక తెలుగుని ఇది అందుబాటులోకి తెస్తుంది.

దీని మరో ప్రధానపార్శ్వం తెలుగుభాషకీ ఆంగ్లానికీ వున్న మౌలిక భేదాల్ని అత్యంత స్పష్టంగా సోదాహరణంగా వివరించటం. ఇది కూడ ఆంగ్లం తొలి భాషగా చదువుకుంటున్న కొత్త తరాల విద్యార్థులకి, వాళ్ల తల్లిదండ్రులు, గురువులకి ఎంతో ఉపకరించే అంశం. విద్యార్థులే కాకుండా జిజ్ఞాసువులైన పాత్రికేయులు, టీవీల్లో మాట్లాడే తలకాయలు (Talking Heads) కూడ దీన్నుంచి కొంతైనా నేర్చుకుని తెలుగుని నిరంతరంగా హత్యచేసే అలవాటుకి విశ్రాంతి ఇస్తారని ఆశించటం మరీ అత్యాశ కాదని ఆశ.

అలాగే, తెలుగు వ్యాకరణం గురించి పరిశోధన చేసే/చెయ్యదలిచే వారికి ఇది అమూల్యనిధి. నారాయణరావు దీన్లో వివరించిన విశేషాల్ని ఎన్నో పార్శ్వాల్లో విశ్లేషించి, విశదీకరించి పరిశోధనలు సాగించవచ్చు.

ఉదాహరణకు tense ("కాలం"?) అనే భావాన్ని తీసుకుందాం. ఆంగ్లంలో 12 రకాల tense లున్నాయి- భూత, వర్తమాన, భవిష్యత్‌లు, ఒక్కోదానిలో మళ్లీ నాలుగు తరగతులు. ఇవి ఉన్నత విద్యావంతులకే చాలా తికమక కలిగించే అంశాలు, విద్యార్థుల గురించి చెప్పాలా? వీటికితోడు 'స్వరం' అన్న భావం- యాక్టివ్, పేసివ్ అనేవి- కూడ కలిపితే ఇంక చెప్ప నక్కర్లేదు. అందుకే ఇప్పటికీ చాలామంది భారతీయులు ఆంగ్లం మాట్లాడేటప్పుడు ఎప్పుడు ఏ రకమైన tense వాడాలో తెలీక తప్పుల్లో కాళ్లేస్తుంటారు. ఇక వీటికి స్వరం సంక్లిష్టత కూడ తోడయిందంటే గిలగిల్లాడటమే!

నారాయణరావు గుర్తించి వివరించిన మరో లోతైన అంశం నిజానికి 'కాలం' అన్నది ఆంగ్లంలోని tenseకి నిజమైన పర్యాయపదం కాదని, ఆంగ్ల tenseలో సార్వజనీనమైన కాలగమనం అనే ఒక అంశం, వ్యాకరణసంబంధమైన భూత వర్తమాన భవిష్యత్‌లనే అంశం కలగాపులగంగా కలిసిపోయి వున్నాయని, తెలుగులో ఈ రెండు పార్శ్వాలు విడివిడిగా దేనికదే సమానస్థాయిలో ఉంటాయని. ఉదాహరణకు వర్తమానం అనేది తెలుగుభాషలో ఒక కాలం కాదు. 'సాగుతూ వుండటం' (progression) అనేది ఒక వర్గం (mode). దాన్ని ఏ కాలానికైనా అన్వయించవచ్చు. ఉదాహరణకు 'నిఖిల్ నడుస్తున్నాడు' అంటే అది వర్తమానాన్ని, 'అప్పుడు నిఖిల్ నడుస్తున్నాడు' అంటే అది భూతకాలాన్ని, 'అప్పుడు నిఖిల్ నడుస్తూ ఉంటాడు' అనేది భవిష్యత్‌ని సూచిస్తాయి. ఇక్కడ 'నడుస్తూ' అనేది ప్రోగ్రెసివ్ మోడ్. చూశారా, ఆంగ్లంతో పోలిస్తే తెలుగు tense లు ఎంత తేలికో !

తన యాభై ఏళ్లకు పైబడిన తెలుగు అధ్యాపకానుభవానికి అద్భుత పరిశీలన, అకుంఠిత పరిశోధనాకుశలతని రంగరించి నారాయణరావు నిర్మించిన ఈ గ్రంథం అజరామరం. తెలుగుభాష గురించి, దాని భవిష్యత్తు గురించి కొంచెమైనా ఆలోచన వున్న ఎవరికైనా అవశ్యపఠనీయం.

ఈ గ్రంథం ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో అన్ని ప్రముఖ పుస్తకకేంద్రాల్లోనూ దొరుకుతుంది. కొని చదవండి, చదివించండి, మీరు నేర్చుకోండి, పిల్లలకు నేర్పండి.

*కె.వి.ఎస్. రామారావు ఈమాట వెబ్ పత్రిక వ్యవస్థాపకుల్లో ఒకరు. దాదాపు ఎనిమిది సంవత్సరాలు దానికి సంపాదకత్వం వహించారు. ఎప్పుడన్నా కథలు, కవితలు రాస్తుంటారు. సాహిత్య విమర్శ వీరికి అభిమాన ప్రక్రియ. సినిమాల మీద సునిశితమైన సమీక్షావ్యాసాలు రాస్తుంటారు. కాలిఫోర్నియా రాష్ట్రం శాన్‌రామోన్‌లో నివాసం.*

**email: kvsramarao@gmail.com**

జంపతి & శ్రీ అట్లూరి

# 'తాత'లకు భారీ విజయాలు!

ఇటీవల ప్రేక్షకుల అభిరుచులు మారాయి. కొత్త తరం ఆలోచనలకు తగ్గట్లు కథలు రాస్తే, పాత్రలు పోషిస్తేనే విజయాలు దక్కుతాయి. పెద్ద హీరోలకి అయినా ఇదే మాట వర్తిస్తుంది. ఇది తెలుసుకునే కమల్ హాసన్ భారీ విజయం అందుకున్నారు. రజినీకాంత్ దెబ్బ అదుర్స్ అనిపించారు. షారుక్‌ఖాన్ కొత్త చరిత్ర రాశారు. కానీ, మెగాస్టార్ చిరంజీవి తెలుసుకోలేక ఎదురుదెబ్బలు తిన్నారు.

ఇటీవల విడుదలైన కొన్ని ప్రధాన చిత్రాలు, వాటి ఫలితాలను విశ్లేషిస్తే అర్థం అయిన విషయం ఏమిటంటే... ప్రేక్షకులు హీరోలను తమ నిజమైన వయసుకు తగ్గ పాత్రల్లో చూడాలనుకుంటున్నారు. అరవైలో ఇరవైలా వేషాలేస్తే ఛీ కొడుతున్నారు. అక్కినేని నాగేశ్వరరావుని అప్పట్లో ఎవర్ గ్రీన్ హీరో అనేవారు. వయసు మళ్లిన తర్వాత కూడా 'కుర్ర' పాత్రలు పోషించారు. నటసార్వభౌమ నందమూరి తారకరామారావు కూడా అంతే. తన కూతురు కంటే చిన్న వయసున్న శ్రీదేవితో ఆడిపాడారు. ఇలా చెప్పుకుంటూపోతే సూపర్‌స్టార్ కృష్ణ వరకు చాలామంది పేర్లు చెప్పుకోవాలి. వాళ్లకు అలా నడిచింది. వయసు పెరిగినా కుర్రాళ్లలా కనిపిస్తే ఈలలు వేశారు అభిమానులు. సాధారణ ప్రేక్షకులు కూడా చూశారు, ఆదరించారు కూడా.

ఇప్పటి కాలంలో అవి నడవట్లేదు. మరీ ముఖ్యంగా 60 దాటినా హీరోలు 'ఖుషి'గా రొమాన్స్ చేస్తామంటే ఒప్పుకోవడంలేదు. ఈ వయసులో వేషాలేంటి అంటూ బాహాటంగా విమర్శించడం లేదు కానీ, చేతలతో తమ వ్యతిరేకతను చూపిస్తున్నారు. సినిమాల్ని ఫ్లాప్ చేస్తున్నారు. ఇటీవల మెగాస్టార్ చిరంజీవి ఆ చేదు అనుభవం చూశారు.





గత నెలలో మెగాస్టార్ నటించిన *భోళాశంకర్* విడుదలైంది. ఇందులో ఆయన తన వయసుని మర్చి పోయి మరీ యాంకర్ శ్రీముఖితో సరసాలు ఆడారు. తన తమ్ముడు నటించిన ఖుషి సినిమాలో బాగా ప్రజా దరణ పొందిన 'నడుము' సన్నివేశాన్ని శ్రీముఖితో యాక్ట్ చేశారు. కుర్ర హీరోలు చెయ్యాల్సిన సన్నివేశాల్లో 68 ఏళ్ల మెగాస్టార్ చెయ్యడం ఎబ్బెట్టుగా అనిపించింది. ఈ సినిమా దారుణ పరాజయం పాలు కావడానికి అనేక కారణాలు ఉన్నాయి. అందులో చిరంజీవి 'చిలిపి' వేషాలు ప్రధాన కారణం.

మెగాస్టార్‌ని మరీ పండు ముసలి పాత్రల్లో చూడాలని ప్రేక్షకులు కోరుకోవడం లేదు కానీ 68 ఏళ్ల వయసులో ఆయన కనీసం టీనేజ్ కూతురో, కొడుకో ఉన్న తండ్రి పాత్రలో కనిపించడం లేదు. దానికి తోడు కొన్నిచెయ్యకూడనవి చేసి ఇబ్బందుల్లో పడ్డారు. ఆచార్య సినిమాలో ఏకంగా తనకు ఒక జోడీ లేకుండా నటించారు. కానీ, *భోళశంకర్*లో చిన్న వయసు హీరోయిన్‌తో డ్యూయెట్లు పాడడం, హీరోయిన్ కన్నా చిన్న వయసున్న అమ్మాయితో స్వాఫ్ సన్నివేశాలు చెయ్యడం ఆయన ఇమేజ్‌కి భంగం కలిగించాయి.

చిరంజీవికి ముందే నందమూరి బాలకృష్ణ మేలుకున్నారు. ఆయన దాదాపు ప్రతి సినిమాలో ద్విపాత్రాభినయం చేస్తున్నారు. ఒక పాత్ర తన వయసుకు తగ్గట్లుగా ఏజ్డ్‌గా, ఇంకో పాత్రతో పాటలు, సరసం అవీ చేస్తున్నారు. అయితే, *అఖండ* సినిమాలో బాగా వయసు మళ్లినవాడిగా కనిపించి భారీ విజయం అందుకున్నారు. *అఖండ* పాత్రలో బాలయ్య నటన కొత్త తరానికి కూడా బాగా నచ్చింది.

విడుదలకు సిద్ధమైన *భగవంత్ కేసరి*లో కూడా బాలయ్యది వయసుకి తగ్గ పాత్రే. ఇందులో హీరోయిన్ శ్రీలీల, బాలయ్యకు వరసకు కూతురు అవుతుంది. అంటే, బాలకృష్ణ కొత్త తరానికి తగ్గట్లు మారిపోతున్నారు.

సీనియర్ హీరోలు అందరూ నిజజీవితంలో తాతలు. రజనీకాంత్‌కి ఇద్దరు కూతుళ్లు, ముగ్గురు మనుమలు. మెగాస్టార్ చిరంజీవికి ఒక కొడుకు, ఇద్దరు కూతుళ్లు. వారి ద్వారా ఐదుగురు మనవరాళ్లు.

నందమూరి బాలకృష్ణకి ఇద్దరు కూతుళ్లు, వారికి ఇద్దరు పిల్లలు. వెంకటేష్, నాగార్జున ఇంకా తాతలు కాలేదు కానీ వారి వయసు కూడా 60 ప్లస్సే.



విక్రమ్ సినిమాతో కమల్ హాసన్ ఈ కొత్త పంథాకు శ్రీకారం చుట్టారు. విక్రమ్‌కి ముందు కమల్ హాసన్ కూడా తన వయస్సుని మరిచి రొమాంటిక్ సీన్లు చేశారు. కానీ, విక్రమ్ లో మాత్రం 'తాతయ్య'గా నటించారు. తన బుల్లి మనవాడిని కాపాడుకునేందుకు తాతయ్య విక్రమ్ చేసిన పోరాటమే ఈ సినిమా కథ. కమల్‌హాసన్ ఈ సినిమాలో ఒకప్పట్లా హీరోయిన్స్‌కు ముద్దులు పెట్టలేదు. వారితో గంతులు వెయ్య లేదు. అస్సలు ఆయనకు జోడీనే లేదు. తన వయసుకు తగ్గట్టే తాత పాత్రే పోషించారు. అదే ఆయనకు ఘన విజయాన్ని తెచ్చిపెట్టింది.

కమల్‌హాసన్ కెరీర్‌లోనే అతి ఎక్కువ వసూళ్లు పొందిన చిత్రం విక్రమ్.

కమల్ నుంచి స్ఫూర్తి పొందారు రజనీకాంత్. హీరో వేషాల్ని పక్కనపెట్టలేదు కానీ తన వయసుకు తగ్గ పాత్రని జైలర్‌లో ఎంచుకున్నారు రజనీకాంత్. ఇంకా చెప్పాలంటే రిటైర్డ్ జైలర్ రోల్ అది. రిటైర్ అయిన వ్యక్తి జీవితం ఎలా ఉంటుందో చూపించేందుకు దర్శకుడు రజనీకాంత్‌తో మార్కెట్‌కి వెళ్లి కూరగాయలు కొనే సన్నివేశాలు, కొడుకు, మనవడు బూట్లకు పాలిష్ చేసే దృశ్యాలు తీశారు. ఒకప్పుడు రజనీకాంత్ ఇలాంటి సన్నివేశాల్లో నటిస్తే అభిమానులు ఆగ్రహించేవారు. కానీ ఈ సినిమాలో రజనీకాంత్ అలా చేస్తే అద్భుతంగా ఉంది అని తీర్పు ఇచ్చారు. ఈ సినిమాలో కూడా ఆయన ఎప్పట్లానే హీరోయిజం చూపించారు. కానీ ఇది తన వయసుకు తగ్గ హీరోయిజం.

జైలర్ తమిళనాట అన్ని రికార్డులను తుడిచి పెట్టింది. సీనియర్ హీరోలు కూడా చిన్న వయసు భామలతో డ్యూయెట్లు పాడి, కొంటె పనులు చెయ్యాలన్న బాక్సాఫీస్ సూత్రాలకు కాలం చెల్లిందని విక్రమ్, అఖండ, జైలర్ సినిమాల విజయాలతో అర్థమైంది.

ఇప్పుడు మెగాస్టార్ చిరంజీవి కూడా మేల్కొన్నారు. తదుపరి చిత్రాల్లో అలాంటివి చెయ్యనని చెప్పేశారు. వెంకటేష్, నాగార్జున మాత్రం ఇంకా మేలు కొనలేదు.

ఇక మలయాళీ నటులు మోహన్‌లాల్, మమ్ముట్టి ఎప్పుడో మారారు. తమ వయసును అంగీకరిస్తూ, అలాంటి పాత్రలే చేస్తూ వచ్చారు.

ఇప్పుడు మన దగ్గర కూడా ట్రెండ్ మారింది. తాతలు తాతలుగానే నటించాలని పరోక్షంగా ప్రేక్షకులు చెబుతున్నారు. వయసుకు తగ్గ పాత్రలు పోషించినప్పుడే సదరు హీరోలకు హుందాతనం, ప్రేక్షకుల్లో గౌరవం దక్కే రోజులివి. ఈ విషయాన్ని గ్రహిస్తే ఆటోమేటిగ్గా కొత్త కథలు పుట్టుకొస్తాయి, ఆ వెంటే సక్సెస్ కూడా వస్తుంది.

CURIE LEARNING

*learning with the leader ...*

# WE ARE LOOKING for FRANCHISEE PARTNERS



Curie Learning is a leading provider of customized after school learning programs for students Pre-K through high school.

**Our Programs:**

- K to Grade 7 Advanced Math & English program
- Specialized coaching for Magnet / Gifted and Talented School Entrance
- SAT / PSAT / ACT Specialized Coaching
- Creative English Writing
- Competitive Math Coaching
- S T E M Programs and other Academic Camps

## OTHER LOCATIONS

| | |
|---|---|
| Gainesville - VA | gainesville.va@curielearning.com |
| Ellicott City - MD | ellicottcity.md@curielearning.com |
| German Town - MD | germantown.md@curielearning.com |
| Edison - NJ | edison.nj@curielearning.com |
| Exton - PA | exton.pa@curielearning.com |
| Cumming - GA | curie.atlanta@gmail.com |
| Frisco - TX | frisco.tx@curielearning.com |
| Troy - MI | troy.mi@curielearning.com |
| Plymouth - MN | plymouth.mn@curielearning.com |
| Richmond - VA | richmond.va@curielearning.com |
| Apex - NC | apexcurie@gmail.com |
| Sunnyvale - CA | sunnyvale.ca@curielearning.com |

To know more about franchisee opportunity write to :

**rao@curielearing.com**

**or call on**

**703 582 0436 or 703 762 6120**

**Corporate Centers**

HERNDON.VA : herndon.va@curielearning.com
SOUTHRIDING.VA : southriding.va@curielearning.com
ASHBURN.VA : ashburn.va@curielearning.com

www.curielearning.com

**One stop solution for your child's academic needs...**